# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

02.12.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 156 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









# చింతకుంట 'చిచ్చరపిడుగు'!





- ఆశ్చర్యపోయిన చింతకుంట వాసులు
- ఆయన తల్లిదండ్రులు 'మ్యాకల సాయన్న-గంగలక్ష్మీ'
- 'పీపుల్స్ వార్' పార్టీకి మాజీ 'డెన్ కీపర్లు'
- ఔరంగాబాద్ లో ఉన్నప్పుడు తమ కొడుకు వినోద్‌ను 'పీపుల్ వారే' చదివించింది: అనంత్ తల్లి గంగలక్ష్మీ
- వాడు నా కొడుకు వినోదే.! అయ్యా నాకొడుకును చూడక ముప్పైఐదేళ్లవుతోంది.
- నా కొడుకును నాకు అప్పజెప్పండి

మిగతా 5 లో

మహారాష్ట్ర-మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ జోన్(ఎంఎంసీ) ప్రతినిధి అనంత్ అలియాస్ వినోద్ ది 'చింతకుంట'నా?



# సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

## ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం

### సభా సమయాల్లో డ్రామాలు వద్దు....

### విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు

**న్యూఢిల్లీ :** బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు

మిగతా 4 లో

## విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

### మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం



4



# దశాబ్దాల కరువును పారదోలుతాం

## సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది

- పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా
- బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు
- గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం
- ఉమ్మడి ఎపిలోనూ.. తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం

### నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా

### మక్తల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**నారాయణపేట :** పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో

మిగతా 2 లో

# విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కామ్‌కు తెర

- కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమీషన్లు
- విద్యుత్ శాఖను ఏపి ప్రభుత్వం నడుపుతోందా?
- ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా
- సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

3



# హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం



- 9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి
- ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా

హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు.

మిగతా 3 లో

# పత్తి కొనుగోళ్లకు తొలగిన అడ్డంకి

**హైదరాబాద్ :** పత్తి సేకరణకు అడ్డంకులు తొలిగాయి. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లకు అంగీకరించాయి. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పనున్నాయి. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్లులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. సీసీఐ తీసుకొచ్చిన కొన్ని నిబంధనలను రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకించడంతో ఇటీవల కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యపై దృష్టి సారించి.. సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో పలు దఫాలుగా చర్చలు నిర్వహించారు. ఈ అంశంపై కేంద్ర మంత్రులతో పాటు సీసీఐ సీఎండీతో మాట్లాడి.. నిబంధనల్లో మార్పులు చేసేందుకు అంగీకరించేలా ఒప్పించారు. దీంతో రాష్ట్రంలో నోటిఫై చేసిన మొత్తం 330 మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు సీసీఐ మొత్తం 3.66 లక్షల టన్నుల పత్తిని సేకరించింది. రైతుల వద్ద నిల్వ ఉన్న పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా ఇకపై సీసీఐ, జిన్నింగ్ మిల్లులు పనిచేస్తాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# పది ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్‌పేట

## కేంద్ర హోంశాఖ ఎంపికలో స్టేషన్‌కు చోటు




**హైదరాబాద్ :** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపును చాటింది. కేంద్ర హోంశాఖ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లలో.. సైబరాబాద్ కమిషనరేట్‌కు పరిధిలోని శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించింది. దీంతో శామీర్‌పేట స్టేషన్ అధికారులకు అభినందనలు వెల్లువెత్తాయి. పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ అధికారులను అభినందించారు. దిల్లీలోని ఘాజీపుర్ ల్యాండ్‌ఫిల్ పోలీస్‌స్టేషన్ తొలిస్థానంలో ఉంది. ఏటా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న, వృత్తిపరమైన ప్రమాణాలను పాటిస్తున్న పది ఉత్తమ పోలీస్ స్టేషన్లను హోంశాఖ ఎంపిక చేస్తుంటుంది. ఈ ఎంపిక పక్రియలో స్టేషన్ పనితీరు, పరిపాలనా సామర్థ్యం, ఫిర్యాదుదారులతో, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ రికార్డులు, డాక్యుమెంటేషన్ నిర్వహణను పరిశీలిస్తారు. ఈ అన్ని ప్రమాణాలలో శామీర్‌పేట్ స్టేషన్ ప్రతిభ కనబర్చడం ద్వారా దేశంలో ఏడో అత్యుత్తమ స్టేషన్‌గా, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సాధించిన ఈ ఘనత పట్ల ఆ స్టేషన్ సిబ్బందికి ఉన్నతాధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డితో పాటు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్.. మొత్తం సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ పక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన శామీర్పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం.

# అనుమానస్పద స్థితిలో యువజంట మృతి

**రంగారెడ్డి,డిసెంబర్1 :** రంగారెడ్డి జిల్లా కొత్తూరు పురపాలక కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. అనుమానస్పద స్థితిలో యువతీ యువకుడు మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు కొత్తూరు శివారులోని ఓ కంపెనీలో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. వారిద్దరూ స్థానిక బిస్కెట్ పరిశ్రమలో కార్మికులుగా పని చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం తండ్రి భోజనానికి ఇంటికి రాగా.. తలుపు గడియ లోపలి నుంచి పెట్టి ఉంది. ఎంతసేపు తలుపు కొట్టిన ఎవరు స్పందించలేదు. దీంతో కిటికీ నుంచి తలుపు గడియ తీసి లోపలికి వెళ్లాడు. ఓ గదిలో అతడి కుమార్తెతో పాటు మరో గుర్తు తెలియని యువకుడి మృతదేహాలను చూశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఆ యువకుడు యువతిని హత్య చేసి ఆ తర్వాత తాను ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

# స్కూటీపై వెళుతున్న యువతిపై యాసిడ్ దాడి

## హుటాహుటిన ఎంజిఎంకు తరలింపు

**హన్మకొండ :** హన్మకొండ జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మరో యాసిడ్ దాడి ఘటన కలకలం రేపింది. ఒంటరిగా వెళుతున్నయువతిపై యాసిడ్ దాడి జరిగింది. కాజీపేట మండలం కడిపికొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఓ యువతిపై యాసిడ్ దాడి జరిగింది. స్కూటీపై వెళ్తున్న యువతిని బండి ఆపి ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు యువకుల్లో ఒకడు యాసిడ్‌తో దాడి చేసి పరారయ్యాడు. దీంతో యువతి అరుపులకు స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకొని 108కి సమాచారం అందించారు. అనంతరం బాధితురాలిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మడికొండ పోలీసులు ఆరా తీశారు. ఎంజీఎంలో ఉన్న బాధితురాలి వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. యువతి అయినవోలు మండలం వెంకటాపురంలోని తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నట్లు సమాచారం.

# దశాబ్దాల కరువును పారదోలుతాం

మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావొస్తుంది. రెండేళ్ల విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు సీఎం అయ్యారు. ఆ తర్వాత 75 ఏళ్లలో ఎవరూ కాలేదు. ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ రాష్ట్ర సీఎంగా మీ ముందు నిలబడ్డారు. పాలమూరుకు ఏది కావాలన్నా చేసి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. దశాబ్దాలుగా పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు పొందింది. ఇక్కడి నుంచి ఎంపీగా చేసిన మాజీ సీఎం కెసిఆర్ కూడా ఈ జిల్లాకు ఏం చేయలేదు. ప్రాజెక్టులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. ఈసారి పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ఆ అప్పులు తీరుస్తూనే.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించొద్దు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లను గెలిపిస్తే.. గ్రామం అభివృద్ధి చెందదు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాం. ఈ ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకున్నారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకొచ్చాం. పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా.. ఇక్కడి నేలకు నీళ్లు అందలేదు. మాయగాళ్ల మాటలు విని.. ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు. ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌లను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నాం అని సిఎం రేవంత్ అన్నారు. మక్తల్ పర్యటనలో భాగంగా రూ.200 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనాలు, మక్తల్- నారాయణపేట మధ్య నాలుగు లైన్ల రోడ్డు, మక్తల్‌లో క్రీడాభవనం తదితర అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనపర్తి జిల్లా ఆత్మకూరులో పర్యటించారు. రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జూరాల దిగువన హైలెవల్ వంతెన నిర్మాణం, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ సిద్ధించిన తర్వాత కూడా

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే.. ఆటోడ్రైవర్లను మాజీ మంత్రి కేటీఆర్ అండ్ కో రెచ్చగొట్టి తమ మీదకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు సీఎం. తమ ప్రభుత్వంలో పేదలకు కూడా సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తుచేశారు. మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పాలమూరును ఆదర్శంగా మారుస్తామని వివరించారు. ఎన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధమని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంలో ఇరిగేషన్‌తో పాటు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి పేద బిడ్డకు చదువు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ప్రారంభించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

ఇప్పటిదాకా మక్తల్ నారాయణపేట కొడంగల్‌కు సాగునీరు ఇవ్వాలని ఎవ్వరికీ అనిపించలేదు. కానీ 12 మందిని మీరు ఆశీర్వదించి పంపిస్తే నాకు ఇక్కడి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది. మన కష్టాలను తీర్చేందుకు ఎవ్వరూ బాధ్యత తీసుకోలేదు. కానీ మీ సోదరుడిగా.. మీతో పాటు పెరిగిన బిడ్డగా సీఎంగా వచ్చాను. పాలమూరు గడ్డ ప్రేమిస్తే ప్రాణం ఇస్తుంది. కానీ మోసగిస్తే పాతాళానికి తొక్కింది.. ఇది కేసీఆర్ విషయంలో జరిగింది. గతంలో కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి.. సీఎంగా చేస్తే.. మన జిల్లాలో ఎలాంటి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. రూ.12 కోట్లు కేటాయించి సంగంబండ రిజర్వాయర్ పూర్తి చేయలేదు. అందుకే ఎవరికో పెద్దరికం ఇవ్వొద్దని.. మన బిడ్డ సీఎంగా ఉండాలని మీరు కోరుకున్నారు. మంత్రి మండలి సహకారంతో.. ఇక్కడ అన్ని ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తున్నాం.. గతంలో జీవో నెంబరు- 69 ద్వారా వచ్చిన నారాయణపేట - కొడంగల్ ప్రాజెక్టును పక్కన పెట్టారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తున్నాం. ఇప్పటికీ కొంతమంది అడ్డంకులు పెట్టారు.. కానీ మా మంత్రి వాకిటి శ్రీహరి రైతులతో మాట్లాడి.. ఎకరానికి రూ.20 లక్షల పరిహారంతో 95 శాతం మంది రైతులు భూములు ఇవ్వడానికి ఒప్పుకోవడంతో పనులు ప్రారంభించాం. ఇది నా జీవితంలో చాలా సంతోషకరమైన విషయం. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.. ఈ ప్రాజెక్టుకు ఎవరైనా అడ్డుపడితే ఊరుకోం' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. 'విద్యాభివృద్ధి కూడా ముఖ్యం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను రూ. 200 కోట్లతో ఏర్పాటు చేశాం. యెన్నం శ్రీనివాస్ రెడ్డి అడిగిన వెంటనే ట్రిపుల్ ఐటీ కాలేజీ తెచ్చాం.. పాలమూరు విశ్వవిద్యాలయంలో కావాల్సిన కోర్సులన్నీ తెచ్చా.. పాలమూరు జిల్లా విద్యాపరంగా రాష్ట్రానికి మోడల్‌గా ఉండాలి. సన్నబియ్యం, ఫ్రీ కరెంట్, ఫ్రీ బస్సు అన్నీ అమలు చేస్తున్నాం.. ఇది చాలదన్నట్లు మా ఆడబిడ్డలు పెట్రోల్ బంకులు, వెయ్యి బస్సులకు యజమానులు అయ్యారు. అంబానీ, అదానీలకు సమానంగా హై టెక్ సిటీలో మా అక్కలకు స్టాల్స్ వచ్చాయి. మీరు ఒక్కసారి ఆశీర్వదిస్తే ఇవన్నీ సాధ్యమయ్యాయి. అందుకే మాకు అండగా ఉన్న పాలమూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. మా మాదిగ సోదరులు వర్గీకరణ కోసం చేయని పోరాటంలేదు.. కానీ సుప్రీంకోర్టు తీర్పు వెంటనే నేను వర్గీకరణ చేసి మాల, మాదిగ పంచాయితీ లేకుండా చేసి చూపించా. బీసీ లెక్క చేసి.. దేశానికి ఆదర్శంగా నిలిచాం. సంక్షోభం దిశలో ఉన్న రాష్ట్రాన్ని సక్కగా చేస్తున్నా. స్థానిక ఎన్నికలపై మాట్లాడుతూ.. కాళ్లల్లో కట్టెలు పెట్టే వారిని సర్పంచులుగా గెలిపిస్తే.. మళ్లీ అడ్డంకులు సృష్టిస్తారు. డిసెంబరు 8, 9వ తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ పెట్టుకుని.. మన తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుదాం. ఇన్ని చేస్తుంటే.. మీరు సర్పంచులుగా వేరే వారిని గెలిపిస్తే.. అభివృద్ధిని అడ్డుకుంటారు. పార్టీలను పదేళ్లు పక్కన పెడదాం.. మన పాలమూరును అభివృద్ధి చేసుకుందాం. ఈ గడ్డ దేశానికి జైపాల్‌రెడ్డి లాంటి నాయకుడిని.. మనకు బూర్గుల రామకృష్ణారావు లాటి తొలి సీఎంను ఇచ్చింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే మమ్మల్ని గెలిపించారో.. ఇప్పుడు సర్పంచులుగా కాంగ్రెస్ నేతలను ఆశీర్వదించి.. మన ప్రభుత్వ అభివృద్ధిని కొనసాగించాలి. మీ అందరి ఆశీర్వాదం తీసుకుని తెలంగాణ రాష్ట్రం మొత్తం తిరుగుతా' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు



# చురుకుగా మేడారాం అభివృద్ధి పనులు

**హైదరాబాద్ :** మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. గద్దెలకు గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

**హైదరాబాద్,డిసెంబర్1 :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బు÷-లలెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్టక్చన్) అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో ఛైర్మన్



సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న భారత్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. మావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు పక్కాగా ఏర్పాట్లు

## అధికారులకు సిఎస్ రామకృష్ణారావు ఆదేశం

**హైదరాబాద్,డిసెంబర్1 :** ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్ కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజా భావన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, గౌరవ ముఖ్యమంత్రి చే వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్ తో ముగుస్తుందని వెల్లడించారు.



# హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

## 9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం

## గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి

## ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా

**హైదరాబాద్:** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు యత్నిస్తోంది. అప్పటి, ఇప్పటి ధరలు పోల్చి చూస్తే అక్రమాలు తెలుస్తున్నాయి. కోకాపేటలో భూముల ధర ఇటీవల ఎంత పలికిందో మనం చూశాం. ఈ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 7న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. జీహెచ్‌ఎంసీ విస్తరణలోనూ అనేక కుట్రలు ఉన్నాయని నేతలు ఆరోపించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ది పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వెల్లడించారు. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు.

# హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం

## గతంలో బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన జివో అమలు

## కాలుష్య నియంత్రణకు పరిశ్రమలు తరలిస్తున్నాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబర్1 :** హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో ఇచ్చిందన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్‌ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో రైతులకు సంబంధించిన భూములు లేవన్నారు. ఇకపోతే బిఆర్ఎస్ తెచ్చిన జీవోనే తాము ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలన్న ఉద్దేశ్యంతోనే నగరంలో బాలానగర్, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న పరిశ్రమలను ఓఆర్ఆర్‌కు ఆవలకి తరలిస్తున్నామని అన్నారు.

# హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ

## గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఓయూకు సిద్ధం

**హైదరాబాద్,డిసెంబర్1 :** తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేక వేదికను ఫ్యూచర్ సిటీలో రూపొందిస్తున్నారు. సమ్మిట్‌లో భాగంగా మూడు వేల డ్రోన్లతో షోను ఏర్పాటు చేస్తున్నారు హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ రూపొందించనున్నారు. ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అజయ్ దేవ్‌గన్ ఎంఓయూ కుదుర్చుకో నున్నారు. అలాగే హైదరాబాద్ నగరంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ గ్రూప్ ముందుకు వచ్చింది. వెంటారా కన్జర్వేటరీ నిర్మించేందుకు రిలయన్స్ ఆసక్తిగా ఉంది. వెంటారా యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీ ప్రాజెక్ట్ పర్యాటక రంగానికి భారీ ప్రోత్సాహకం అందించనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ స్పందన లభిస్తోంది. సమ్మిట్‌లో కీలక ఒప్పందాల చేసుకునేందుకు పలువురు పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారు. ఫుడ్‌లింక్ భారీ ఇన్వెస్ట్‌మెంట్ చేయబోతోంది. రూ. 3,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఫ్యూచర్ సిటీలో మూడు లగ్జరీ హోటల్స్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించనుంది.

# విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కామ్‌కు తెర

## కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమిషన్లు

## ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా

## మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,డిసెంబర్1 :** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా కొత్త డిస్కమ్ ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లోనే రేవంత్ యాక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్లను దండుకునేందుకే ఇలాంటి స్కామ్‌లకు తెరదీశారు. ఇలా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రూ.50వేల కోట్ల స్కాంకు తెరలేపిందని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. థర్మల్ విద్యుత్‌ను తగ్గిస్తామన్న ప్రభుత్వం.. కొత్త ఎ÷-లాంట్లు ఎందుకు నిర్మిస్తోందని ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అధికారులను అవమానించిన కుమార్ రాజాను వెంటనే తరిమికొట్టాలని హెచ్చరించారు.అండర్ గ్రౌండ్ కేబుల్స్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీ కరెంట్ సహా ఇంటర్‌స్టేట్ స్కామ్‌నూ త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతాం అని తెలిపారు. రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రంలో రూ.50 వేల కోట్ల స్కాంను బయటపెట్టినందుకే తనను టార్గెట్ చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. థర్మల్ విద్యుత్ ను తగ్గిస్తామని చెప్పి కొత్త ప్లాంటు ఎందుకు కడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కమిషన్ల కోసమే కొత్త థర్మల్ ప్లాంట్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. రూ.10,800 కోట్లతో జెన్కో డీపీఆర్ ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్టీపీసీ వాళ్లు రూ. 4.12 పైసలకు యూనిట్ ఇస్తామంటే ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు .ఎన్టీపీసీ 2400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నించారు. రామగుండం కొత్త థర్మల్ ప్రాంట్ తో రోజూ ప్రజలపై రూ. 9 కోట్ల భారం పడుతుందని చెప్పారు. 25 ఏండ్లకు కొత్త ప్లాంట్ తో ప్రజలపై రూ. 82 వేల కోట్ల భారం పడుతుందన్నారు. తక్కువ ధరకు వచ్చే విద్యుత్ ను ఎందుకు వద్దంటున్నారని ప్రశ్నించారు. రూ.82 వేల కోట్ల భారం ప్రజలెందుకు భరించాలన్నారు హరీశ్. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే కరెంట్ లో ఈ దుస్థితి వచ్చిందన్నారు. విద్యుత్ శాఖలో తెలంగాణ ప్రాంత అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషన్ల కోసమే కొత్త విద్యుత్ ఎ÷-లాంట్లు నిర్మిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఎన్టీపీసీ.. రూ.4.12పైసల్లకు యూనిట్ విద్యుత్ ఇస్తామంటే తీసుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ ఎందుకు



ముందుకు రావట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్టీపీసీ 2,400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రాలేదు? అని నిలదీశారు హరీశ్‌రావు. ఎన్టీపీసీ ఇచ్చే తక్కువ ధర కరెంటును కాదని.. సొంతంగా విద్యుత్ ప్లాంట్లు ఎందుకు ఏర్పాటు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే విద్యుత్ రంగంలో ఈ దుస్థితి నెలకొందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖను తెలంగాణ ప్రభుత్వం నడుపుతుందా..? లేదా ఏపీ ప్రభుత్వం నడుపుతుందా? అని ఎద్దేవా చేశారు. విద్యుత్ శాఖలో తిష్టవేసుకుని కూర్చున్న ఆంధ్ర ప్రాంత అధికారులను వెంటనే సాగనంపాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్పంచ్ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్లను సీఎం పరోక్షంగా ప్రభావితం చేస్తుంటే.. ఎన్నికల సంఘం ఏం చేస్తోందని ప్రశ్నించారు. గ్రామాల్లో ఎన్నికలు జరుగుతుంటే.. పట్టణాల్లో సీఎం తిరుగుతానంటే ఎలా అని నిలదీశారు హరీశ్‌రావు.

# రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

## ఆత్మహత్య కాదది.... ప్రభుత్వ హత్యే

## ఎక్స్ వేదికగా హరీష్ రావు ఆరోపణ

ఖమ్మం జిల్లాలో రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యతని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ ఘటనపై స్పందించిన అయన రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రైతుది ఆత్మహత్య కాదని.. ప్రభుత్వ హత్యే అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతుల రైతు భరోసాకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కౌలు రైతుల బతుకులకు భరోసా లేకుండా చేస్తోందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. 'కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం. వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా? ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.. మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి... ఎవరూ అధైర్యపడకండి అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట

## సురక్షిత ప్రయాణానికి ఉద్దేశించిన 'టీ-సేఫ్' వ్యవస్థ

## దేశంలోనే ఒక విప్లవాత్మక ముందడుగు : డిజిపి

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు, ముఖ్యంగా శ్రామిక మహిళల సురక్షిత ప్రయాణానికి ఉద్దేశించిన 'టీ-సేఫ్' వ్యవస్థ దేశంలోనే ఒక విప్లవాత్మక ముందడుగు అని తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి పేర్కొన్నారు. చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఇటీవల జరిగిన డీజీపీల కాన్ఫరెన్స్‌లో 'టీ-సేఫ్ మహిళల కోసం సురక్షిత ప్రయాణం' అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చి, ఈ సాంకేతిక పరిజ్ఞానం యొక్క విశిష్టతను వివరించారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2022 ప్రకారం, భారతదేశంలో అత్యధికంగా శ్రామిక మహిళల శాతం తెలంగాణలోనే ఉన్న నేపథ్యంలో, రాష్ట్రంలో మహిళల ప్రయాణాన్ని అత్యంత సురక్షితం చేయాలనే లక్ష్యంతో 2024లో 'టీ-సేఫ్' యాప్‌ను ప్రారంభించినట్లు డిజిపి వెల్లడించారు. ఇప్పటివరకు మహిళా భద్రత కోసం ఉన్న సౌకర్యాలు కేవలం అత్యవసర ప్రతిస్పందన కోసం మాత్రమే పనిచేస్తుండగా, 'టీ-సేఫ్' మాత్రం ప్రయాణం మొదలైనప్పటి నుంచే పర్యవేక్షణ ప్రారంభిస్తుంది. ఈ విధంగా, ఇది కేవలం 'ప్రతిస్పందించే విధానానికి బదులుగా, 'ముందస్తు నివారణ' విధానంలో పనిచేయడం దీని ప్రధాన ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. 'ట్రావెల్-సేఫ్' లేదా 'టీ-సేఫ్' యొక్క ముఖ్య లక్షణాలలో ఒకటి దీనికి స్మార్ట్ ఫోన్ అవసరం లేకపోవడం. ఇందులో ఆటోమేటెడ్ రైడ్ ట్రాకింగ్ ఫీచర్ అందుబాటులో ఉంది. ఇది రూట్ డివియేషన్స్ చేరుకోవాల్సిన అంచనా సమయం ఆలస్యం, వెరిఫికేషన్ కాల్‌కు సమాధానం ఇవ్వకపోవడం, ప్రయాణం ఎక్కువ సమయం తీసుకోవడం, తప్పు పాస్‌కోడ్‌ను నొక్కడం వంటి 42 రకాల డివియేషన్స్ గుర్తించగలదు. ఈ ఫీచర్ మొదలైనప్పుడు సమీపంలోని వ్యాన్లు లేదా పోలీస్ పెట్రోల్ మోటార్‌సైకిళ్లు తక్షణమే బాధితురాలి ప్రదేశానికి చేరుకుంటాయని ఆయన తెలిపారు. ఈ సదుపాయానికి మహిళల నుంచి 5 కు గాను 4.7 రేటింగ్ లభించిందని ,ఈ విషయంలో ఇప్పటికే 350కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని డిజిపి తెలియజేశారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ఉబర్, ఓలా, రాపిడో , మేరు, అభిబస్, వంటి అన్ని క్యాబ్ అగ్రిగేటర్‌లతో టీ-సేఫ్‌ను సమగ్రపరచాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా, కృత్రిమ మేధ ఉపయోగించి మహిళా భద్రతకు బలహీన ప్రాంతాలను గుర్తించిన తర్వాత ఆటోమేటెడ్ సేఫ్టీ చెక్ కాల్స్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నారు. ఏదైనా ప్రమాదాన్ని గుర్తించడానికి, మహిళకు ప్రమాదం ఉన్నట్లు సంకేతాలను అందించే వాయిస్ రికగ్నిషన్‌ను కూడా ంఎ ద్వారా అమలు చేయాలని ప్రతిపాదించారు. ప్రమాదాలను గుర్తించడానికి ఎప్పటికప్పుడు డ్రోన్ మరియు సీసీటీవీ ఫుటేజీలను తనిఖీ మరియు విశ్లేషణ చేయబడుతుందని ఆయన వివరించారు.

# ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో వసూళ్లు

## ఎపికి చెందిన శ్రీను తదితరుల ముఠా అరెస్ట్

**వరంగల్,డిసెంబర్1 :** ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. అరెస్టయిన నిందితుల నుంచి పోలీసులు ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి మంగళ శ్రీను అలియాస్ వాసు(45)ని సత్యసాయి పుట్టపర్తి జిల్లా వేలమద్ది గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. మిగతావారు కర్ణాటకకు చెందినవారిగా గుర్తించారు. ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్.. ప్రభుత్వ శాఖల్లోని ఉన్నత పదవులో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని వారికి ఏసీబీ డీఎస్పీనంటూ ఫోన్ చేసేవాడు. మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదైంది. ఈ కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది అని బెదిరించి సులభంగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఏసీబీ డీఎస్పీనంటూ బెదిరించి సుమారు రూ.9.96 లక్షలు వివిధ మార్గాల్లో దోచుకున్నాడు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనే 2002లో ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలు మొదలుపెట్టిన శ్రీనివాస్.. ఆ తర్వాత నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతంలో జరిగిన పలు చోరీ కేసుల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యుల్ని టార్గెట్‌గా చేసుకొని వారిని బెదిరించి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడ్డాడు. సుమారు 50 కేసుల్లో నిందితుడిగా ఉండటంతో పోలీసులు అతడిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు తరలించారు. అయినా తన వ్యవహార శైలిని మార్చుకోని శ్రీనివాస్.. జైలు నుంచి విడుదలయ్యాక కర్ణాటకలోని బెంగుళూరు, ఏపీలోని రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ కేసుల్లో అరెస్టయి మరోసారి జైలుకెళ్లాడు. మళ్లీ విడుదలై సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంతో నకిలీ ఏసీబీ డీఎస్పీగా అవతారమెత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరించి సుమారు రూ.50 లక్షలకు పైగా దోపిడీ చేశాడు.

# మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు

**హైదరాబాద్,డిసెంబర్1 :** తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అ÷-దదెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్
మంగళవారం
02 డిసెంబర్ 2025

# సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళు న్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు. బిహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు. మీ బాధ్యతను మీరు నిర్వర్తించండంటూ ఆయా పార్టీలకు ప్రధాని హితవు పలికారు. పార్లమెంటులో బలమైన అంశాలతోపాటు ప్రశ్నలు లేవనెత్తండంటూ వారికి కీలక సూచన చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం అంటే ఈ రోజు నుంచి ప్రారంభమయ్యాయి. తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వివరించారు. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి అని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభంకాగా, ఇవి ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సెలవు రోజులు మినహా మొత్తం 15 రోజులపాటు ఈ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం



పొందనున్నాయి. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని, ఆటంకాలు సృష్టించ వద్దని విపక్షాలను కోరామన్నారు. దాదాపు గంటన్నర పాటు ఈ అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో విపక్షాల డిమాండ్లు విన్నారేగానీ ఏమాత్రం స్పందించలేదని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. అఖిల పక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్‌రామ్ మేఘవాల్, ఎల్.మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్‌రెడ్డి (వైసీపీ), సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్), బాలశౌరి (జనసేన) సహా 36 పార్టీల నుంచి దాదాపు 50మంది నేతలు పాల్గొన్నారు. కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై పార్లమెంట్‌లో చర్చించాలని టీడీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల అంశాన్ని పరిష్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్ తెలిపారు.

## విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

**మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం**

**న్యూఢిల్లీ:** లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు.

మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి ప్రతిపక్షాలు బయటకు రాలేదంటూ ప్రధాని మోదీ చేసి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలు లేవనెత్తడం డ్రామా కాదని ఆమె పేర్కొన్నారు. విమ-ర్శకుల నోరు మూయిస్తున్నారంటూ కేంద్రంపై ప్రియాంకాగాంధీ మండిపడ్డారు.

# 11 ఏళ్లుగా ప్రభుత్వం అణచివేత ధోరణి

**గత సమావేశాల్లో హడావిడిగా 12 బిల్‌లు ఆమోదం**

**ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ విపక్షనేత ఖర్గే**

**ధన్‌కడ్‌కు ఉచిత వీడ్కోలు దక్కలేదని రాజ్యసభలో ప్రస్తావన**

**ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

**న్యూఢిల్లీ :** పార్లమెంటరీ మర్యాదలను, పార్లమెంటరీ వ్యవస్థను గత 11 ఏళ్లుగా ప్రభుత్వం అణిచివేస్తూనే ఉ ందని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు హడావిడిగా ఆమోదించారని, కొన్ని బిల్లులు కేవలం 15 నిమిషాల్లో ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించారని గుర్తుచేశారు. జీఎస్‌టీ, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, రైతు వ్యతిరేక చట్టాలు పార్లమెంటు ద్వారా ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన బిల్లులని ఆక్షేపణ తెలిపారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని, వాళ్లు వ్యూహం మార్చుకుంటే కొన్ని 'టిప్స్' ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని, సభా సమయాల్లో మాత్రం డ్రామాలు వద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. శీతాకాల సమావేశాల తొలి రోజే పార్లమెంటు ముందున్న కీలక ఆంశాల గురించి మోదీ ప్రస్తావించే బదులు నాటకీయ ప్రసంగం సాగించారని ఖర్గే తప్పుపట్టారు. 11 ఏళ్లుగా పార్లమెంటరీ మర్యాదలు, వ్యవస్థను ప్రభుత్వం అణిచివేస్తోం దన్నదే అసలు నిజమని అన్నారు. మణిపూర్ వంటి కీలక అంశాలపై విపక్షాలు అవిశాస్వ తీర్మానం ప్రవేశపెట్టేంతవరకూ ప్రభుత్వం



మౌనంగానే ఉండిపోయిందని, ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఒత్తిడికి గురై బీఎల్ఓలు చనిపోతే ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపులేదని విమర్శించారు. 'ఓటు చోరీ' వంటి కీలకాంశాలను విపక్షం లేవనెత్తుతూనే ఉంటుందని, ప్రభుత్వం డ్రామాలు కట్టిపెట్టి పార్లమెంటులో ప్రజాసమస్యలపై చర్చకు ముందుకురావాలని సూచించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానత్వం, దేశ విలువైన వనరుల లూటీ వంటివి నిజమైన ప్రజాసమస్యలనీ, అయితే అధికారంలో ఉన్న వారు అధికార దురహంకారంతో డ్రామాలాడుతున్నారని ఖర్గే విమర్శించారు. బిహార్ ఓటమి నుంచి వాళ్లు బయటకు రావడం లేదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ, ప్రతికూల ధోరణి రాజకీయాల్లో పనికొస్తుందే కానీ జాతి నిర్మాణానికి సానుకూల ఆలోచనా దృక్పథం అవసరమని, ప్రతికూలతా ఆలోచలను ప్రభుత్వం పక్కనపెట్టి జాతినిర్మాణంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ ఇవాళ రాజ్యసభ చైర్మెన్‌గా తొలిసారి బాధ్యతలు నిర్వర్తించారు. చైర్మన్ చైర్ లో ఆయన కూర్చున్న సమయంలో ఖర్గే మాట్లాడారు. రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన ఆయన తన ప్రసంగంలో మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ అంశాన్ని ప్రస్తావించారు. అనారోగ్య కారణాల వల్ల రాజ్యసభ మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ తన పదవికి అకస్మాత్తుగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ అంశాన్ని సోమవారం రాజ్యసభ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే లేవనెత్తారు. జగదీప్ ధన్‌కర్‌కు సరైన రీతిలో వీడ్కోలు దక్కలేదని, దీని పట్ల బాధగా ఉందని ఖర్గే అన్నారు. ధన్‌కర్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఖర్గే ఆరోపణలకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కౌంటర్ ఇచ్చారు. ధన్‌కర్ రాజీనామా ఓ పవిత్ర సందర్భమన్నారు. గతంలో ధన్‌కర్ పట్ల విపక్షాలు అనుచిత రీతిలో ప్రవర్తించినట్లు రిజిజు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత ఈ సమయంలో ఎందుకు ఆ అంశాన్ని ప్రస్తావించారని అడిగారు. మాజీ ఉపరాష్ట్రపతిని తమ భాషతో అవమానించారన్నారు. ధన్‌కర్‌ను తొలగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ విషయాన్ని తామేమీ మరిచిపోమని రిజిజు అన్నారు. ధన్‌కర్ రాజీనామా గురించి మాట్లాడవద్దు అని, చైర్ హుందాతనాన్ని ఎంతగా దిగజార్చారో తెలుసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రతి ఒక్కర్నీ గౌరవించాలని, ఇది చాలా దురదృష్టకరమన్నారు.

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

**సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ**

**న్యూఢిల్లీ :** డిజిటల్ అరెస్ట్‌లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు ప్రారంభించాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తునకు సీబీఐ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బగ్చి నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును స-ుమోటోగా తీసుకుని విచారించింది. విచారణ సందర్భంగా సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. దేశంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ అధికారులమంటూ జనాలను భయపెట్టి డబ్బులు దోచేస్తున్నారు. 2025లో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య బాగా పెరిగిపోయింది. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్లు, సెలెబ్రిటీలు సైతం డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల బారిన పడుతున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దృష్టి సారించింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలకు అల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్ట యింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీబీఐ, ఈడీ అధికారులమంటూ కేటుగాళ్లు 48 లక్షల రూపాయలు కాజేశారు. పోలీసులు నిందితుల నుండి 32 లక్షల రూపాయల నగదు 25 ఏటీఎమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

## కేరళ సీఎం పినరయ్ విజయన్‌కు ఈడీ నోటీసులు



**తిరువనంతపురం :** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ చేసింది. సీఎం తోపాటూ ఆయన పర్సనల్ సెక్రటరీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్‌కు సోమవారం షోకాజ్ నోటీసులు పంపింది. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ నోటీజులు జారీ చేసినట్లు తెలిసింది. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను సేకరించే ప్రణాళికలో భాగంగా పినరయి విజయన్ ప్రభుత్వం ఈ బాండ్లను తీసుకువచ్చింది. అయితే ఈ నిధులను అక్రమంగా మళ్లించారని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారని ఈడీ ఆరోపిస్తోంది. దానిలో భాగంగా ఈ జనవరిలో థామస్‌కు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రస్తుతం ఇచ్చిన షోకాజ్ నోటీసులు రూ.468 కోట్ల లావాదేవీలకు సంబంధించినవని అధికారులు వెల్లడించారు. ఈ నోటీసుల కింద సీఎం వ్యక్తిగతంగా దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సిన అవసరం లేదు. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ అయ్యాయి. 2019లో కేరళ రాష్ట్రం మసాలా బాండ్లను జారీచేసింది. ఆ తరహా బాండ్లను జారీ చేసిన తొలి రాష్ట్రం కేరళనే. భారత సంస్థలు విదేశాల్లో స్థానిక కరెన్సీలో కాకుండా భారత కరెన్సీలో వీటిని జారీ చేశాయి. దేశీయంగా వృద్ధికి దోహదపడేలా విదేశీ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సేకరించడం, రూపాయి అంతర్జాతీయాకరణ వీటి ఉద్దేశం. ఈ బాండ్ల ద్వారా కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ రూ.2వేల కోట్లమేర సమీకరించింది. తర్వాత అవి లండన్ ఎక్స్ఛేంజీకి ఎంట్రీ ఇవ్వడం ద్వారా ఆ మొత్తం విలువ రూ.2,150 కోట్లకు పెరిగింది.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ

**యూపిలో ఒత్తిడికి లోనైన టీచర్ ఆత్మహత్య**



**లక్నో:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ కొనసాగుతున్న రాష్ట్రల్లో పని ఒత్తిడి కారణంగా బూత్ స్థాయి అధికారులు ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు కలవరపెడుతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్ లోని బరేలీ జిల్లాలో బీఎల్ఓ బాధ్యతల్లో ఉన్న 46 ఏళ్ల ప్రభుత్వ టీచర్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయనను మొరాదాబాద్‌లోని భగత్‌పూర్ తాండా విలేజ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో అసిస్టెంట్ టీచర్ సర్వేశ్ సింగ్‌గా గుర్తించారు. ఎస్ఐఆర్ పక్రియకు సంబంధించిన పనులతో తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యాయని, తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలో విఫలమయ్యానని సింగ్ రికార్డు చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆత్మహత్య చేసుకుంటున్నందుకు క్షమించాలని కుటుంబసభ్యులను ఆ వీడియోలో కోరారు. ఆయనకు భార్య బాబ్లి, నలుగురు కుమార్తెలు ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం, బహెరి గ్రామంలోని తన నివాసంలో సింగ్ ఉరేసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు ఆయన భార్య ముందుగా ఈ విషయాన్ని గుర్తించారు. తనకిచ్చిన పని పూర్తి చేసేందుకు తగిన సమయం లేకపోయిందని, పని ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయిందని పేర్కొంటూ సింగ్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపినట్టు ఠాకూర్‌ద్వారా సర్కిల్ ఆఫీసర్ ఆశిష్ ప్రతాప్ సింగ్ తెలిపారు. ఎస్ఐఆర్ పక్రియ హడావిడిగా చేపట్టడం వల్ల బీఎల్‌ఓలు తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, భారత ఎన్నికల కమిషన్‌పై విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. దీనిపై సోమవారంనాడు మొదలైన పార్లమెంటు సమావేశల్లో చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా బీఎల్‌ఓల ఆత్మహత్యలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఎస్ఐఆర్‌పై ఎలాంటి వదంతులు సృష్టించవద్దని, బీఎల్‌ఓలను బెదిరించవద్దని టీఎంసీకి సుప్రీంకోర్టు సూచించింది.

## దోపిడీకి పాల్పడుతున్న నిషేధిత సంస్థ సభ్యులు

**ముగ్గరుని అరెస్ట్ చేసిన భద్రతా బలగాలు**

**ఇంఫాల్ :** దోపిడీలకు పాల్పడుతున్న వివిధ నిషేధ సంస్థలకు చెందిన ముగ్గురు సభ్యులు సహా ఏడుగురిని భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కామ్జోంగ్ జిల్లాలోని ÷కో అవుట్‌పోస్ట్‌లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి నుండి లెక్కచూపని రూ.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ నలుగురు ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్ (పిఆర్ఇపిఎకె)కి చెందిన ఒక సభ్యుడిని ఆదివారం ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని ఖగేంపల్లిలో అతని నివాసం నుండి అరెస్ట్ చేశారని అన్నారు. అతను వైద్యులు, ఆస్పత్రులు, స్కూల్ వ్యాన్ అసోసియేషన్‌లు, పాఠశాలలు, బేకరీ దుకాణాలు, జిమ్‌లపై దోపిడీకి పాల్పడ్డాడని తెలిపారు. నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యులను ఇంఫాల్ తూర్పు జిల్లాలోని కాంగ్లా స్గి÷ మరియు తౌబాల్ జిల్లాలోని ఇంగౌరోక్ నుండి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

## శ్రీలంకపై విరుచుకుపడ్డ దిత్వా తుఫాన్

**ఇప్పటికే 334 మంది మృతి...మరో 370మంది గల్లంతు**

**కొలంబో :** దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకుపడింది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంతయ్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సుమారు 11లక్షలకు పైగా ప్రజలు తుపానుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.

# చింతకుంట 'చిచ్చరపిడుగు'!





## మహారాష్ట్ర-మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ జోన్(ఎంఎంసీ) ప్రతినిధి అనంత్ అలియాస్ వినోద్ ది 'చింతకుంట'నా?

- ఆశ్చర్యపోయిన చింతకుంట వాసులు
- ఆయన తల్లిదండ్రులు 'మ్యాకల సాయన్న-గంగలక్ష్మీ'
- 'పీపుల్స్ వార్' పార్టీకి మాజీ 'డెన్ కీపర్లు'
- ఔరంగాబాద్ లో ఉన్నప్పుడు తమ కొడుకు వినోద్ ను 'పీపుల్ వారే' చదివించింది: అనంత్ తల్లి గంగలక్ష్మీ వెల్లడి
- వాడు నా కొడుకు వినోదే.! అయ్యా నాకొడుకును చూడక ముప్పైఐదేళ్లవుతోంది.
- నా కొడుకును నాకు అప్పజెప్పండి: అనంత్ తల్లి వేడుకోలు
- 'ఉద్యమ ఉగ్గుపాలు' తాగిన బాలుడు అనంత్ అలియాస్ వినోద్
- లొంగుబాటుతో వెలుగులోకి వికాస్ అలియాస్ అనంత్
- మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో జగిత్యాల జిల్లా అగ్రనేతలు





**మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు 'హిడ్మా' ఎన్‌కౌంటర్ తర్వాత 'మాకు కొంచెం టైం ఇవ్వండి.! జనవరి-1న మొత్తం లొంగిపోతాం'.. అని ప్రకటించి సంచలనం సృష్టించిన మర్నాడే మహారాష్ట్ర పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత అనంత్‌ది జగిత్యాల జిల్లానేనంట.! మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ జోన్ ప్రతినిధి అనంత్ అలియాస్ మ్యాకల వినోద్‌ది జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని మారుమూల అటవీప్రాంత గ్రామమైన 'చింతకుంట'నే అని తేలడంతో ఒక్కసారిగా అందరూ ఆశ్చర్యపోయారు.! అతను మా ఊరి వాడా? మావోయిస్టు పార్టీ అగ్రనేతగా ఎదిగాడా? అనంత్ అలియాస్ వినోద్ 'చింతకుంట చిచ్చరపిడుగా' అని చింతకుంట గ్రామ వాసులు ముచ్చటించుకుంటున్నారు.! ఒక రకంగా చెప్పాలంటే..అనంత్ అలియాస్ వినోద్ తన తల్లి కడుపులో పడక ముందే విప్లవ కుటుంబ సభ్యుడు అని చెప్పుకోవాలి.! అతని కుటుంబమంతా 'పీపుల్స్ వార్'లో పనిచేసిన వారే.!**

– నేటి సాక్షి, కథలాపూర్ (రాధారపు నర్సయ్య)

### 1980 నాటికే అనంత్ ది విప్లవ కుటుంబం.!

అనంత్ అలియాస్ మ్యాకల వినోద్ తల్లితండ్రులు 1980 నాటికి విప్లవ కుటుంబం. జగిత్యాల జిల్లాలోని ఓ మారుమూల కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో సాధారణ కుటుంబానికి చెందినవారు. ముంబైలో సెంచూరీ మిల్ సంక్షోభంలో పడ్డప్పుడు ఉపాధికోల్పోయి సొంతూరు చింతకుంటకు తిరిగి వచ్చారు. అప్పటికే ఊళ్లోకి అప్పటి 'పీపుల్స్ వార్' నక్సల్స్ చిన్నన్న దళం చింతకుంటకు వచ్చి వెళుతండేది. ఆనాటి సమస్యలు.. వారి శ్రమైక జీవన స్థితిగతులపై పాటలకు ఆకర్షితులై తొలుత 'వార్' సానుభూతిపరులుగా ఉన్నారు. తర్వాత పోలీసుల నిర్భంధం పెరగడంతో మ్యాకల సాయన్న-గంగలక్ష్మీ దంపతులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అక్కడే వారికి ఇద్దరు కొడుకులు.. ముగ్గురు కూతుర్లు జన్మించారు. నుండి సాయిలు తానేగాక తన కుటుంబాన్ని కూడా 'వార్'కు అంకితం చేశారు సాయన్న. విప్లవ కార్యాచరణ కోసం ఔరంగాబాద్ లో ఒక ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ ఉండే సాయిన్న అలియాస్ భాస్కర్ పేరిట విప్లవ అవసరాల కోసం బస్తర్లోని అన్నలుండే ప్రాంతంలోకి వెళ్లి వస్తూ, తిరిగి భార్య పిల్లలతో కలిసి ఉండే వారు. విప్లవకారుల అవసరాల కోసం పలు చోట్ల కుటుంబాలను పెట్టి వారిని మావోయిస్టు పార్టీ అవసరాల నిమిత్తం ఉపయోగించుకునే వారు. వీరి పెద్దకొడుకు వినోద్ ను 'వార్' దత్తత తీసుకుని ఔరంగాబాద్..పూణెలో పదోతరగతి వరకు చదివించి..ఇతర చోట్ల ఉన్నత విద్య చెప్పించి 'ఉద్యమం'లోకి తీసేసుకుంది. అతను చాలా తెలివికలవాడని గుర్తించిన 'వార్' అగ్రనేతలు పార్టీలో చాలా క్రియాశీల పాత్ర పోషించేందుకు ముఖ్యమైన పనులు అప్పజెప్పి కీలక నేతగా ఎదిగేందుకు దోహదపడింది. ఈ దశలోనే తండ్రి ఆశయాలతో అడవి బాట పట్టిన అతని సోదరిని కూడా 'వార్' దళంలోకి తీసుకుంది. ఆమె



కొన్నేళ్లు ఉద్యమంలో పనిచేసి ఒక యువకుడుని పెళ్లి చేసుకుని సాధారణ జీవితాన్ని గడిపేందుకు జనజీవన స్రవంతిలో కలిసారు. వారి ఆచూకీ లభించలేదు.

### 'వార్-డెన్ కీపర్'గా కుటుంబం లొంగుబాటు

2002 ప్రాంతంలో అప్పటి కరీంనగర్ జిల్లా ఎస్పీ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హయాంలో ఈ 'డెన్ కీపర్' కుటుంబం సాయన్న అలియాస్ భాస్కర్ అనారోగ్యం పాలవడంతో భార్య, ఒక కూతురు..ఒక కొడుకులతో కలిసి లొంగిపోయారు. అప్పటి ప్రభుత్వం వీరిపై ఎలాంటి కేసులు పెట్టలేదు. దురదృష్టవశాత్తు మ్యాకల సాయన్న సొంతూరు చింతకుంటకు వచ్చి సాధారణ జీవితం గడుపుతున్న టైంలో అనారోగ్యంతో 2019లో చనిపోయారు. ఇక మిగిలిన సాయన్న ముగ్గురు కూతుర్లలో ఒక కూతురు చనిపోగా..ఒక కూతురు జనజీవన స్రవంతిలో కలిసి ఎక్కడో బతుకుతోంది. ఇంకో కూతురు..చిన్న కొడుకు..ముంబైలో జీవనం సాగిస్తుండగా తల్లి 68 ఏళ్ల వయసులో ఊళ్లోనే 'ఒంటరి'గా జీవిస్తోంది.!

### ఎవరీ అనంత్.. అనూహ్యంగా తెరపైకి.!

అయితే.! మ్యాకల సాయన్న అలియాస్ భాస్కర్ పెద్ద కొడుకు వినోద్ అలియాస్ వికాస్ అలియాస్ అనంత్ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ఎంఎంసీ కమిటీలో చేరాడు. మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్ ఘడ్ మూడు రాష్ట్రాల కార్నర్ ఏరియాను ఏర్పాటు చేసి మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీని ఖరారు చేసారు. కొత్త కమిటీకి అనంత్ కమిటి ఇంఛార్జిగా నియమించారు. ఇటీవల పార్టీ రాష్ట్ర వ్యవహారాల పక్షాన తమ మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు మాదిరిగా లొంగుబాటుకు సిద్ధమే అని స్పష్టం చేశారు. అప్పటి నుండి ఆయన పేరు వెలుగు చూడటం మొదలైంది. 'ఎవరీ అనంత్..'? అని ఎదురు చూస్తున్న సమయంలో పలు లేఖలు రాశారు. మాకు కొంచెం టైం ఇవ్వండి..జనవరి-1 మేమంతా లొంగిపోతామని పేర్కొంటూ ఆయన ప్రభుత్వానికి రాసిన లేఖ కలకలం రేపింది. అయితే ఆ లేఖ రాసిన మర్నాడే..అంటే ..శుక్రవారం మహారాష్ట్ర పోలీస్ అధికారుల వద్దకు తన 11 మంది దళసభ్యులతో వెంట తెచ్చుకున్న ఆయుధాలతో సహా మహారాష్ట్ర పోలీసులకు లొంగి పోయారు. లొంగిపోయే వరకు వికాస్ అలియాస్ అనంత్ జగిత్యాల జిల్లా వాసిగా పెద్దగా గుర్తింపు లేదు. దీంతో అనంత్ సరెండర్ జిల్లాలో సంచలనాలుగా మారాయి. అనంత్ మావోయిస్ట్ పార్టీ లో ఉండి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఉన్నట్లు ఇటు రాష్ట్ర పోలీస్ యాంత్రాంగం, ఎన్ఐబి, ఎస్బి విభాగం, జిల్లా పోలీస్ యంత్రాంగం రికార్డులో కూడా అనంత్ పేరు లేదని తెలిసింది.!

### టీవీల్లో చూసి గుర్తు పట్టిన తల్లి.!

అనంత్ అలియాస్ వికాస్ అనునతను మహారాష్ట్ర పోలీసులకు లొంగిపోయిన వార్తను టీవీల్లో చూసిన అతని తల్లి చింతకుంట



మ్యాకల గంగలక్ష్మీ..ఇతను నా కన్నకొడుకే.! అతను అనంత్ అలియాస్ వికాస్ అలియాస్ మ్యాకల వినోద్ అని పేర్కొంది. అతను ఉద్యమంలో అడుగుపెట్టిన కొద్దిరోజులకే అతని పేరు నవజ్యోత్ అని అతని పుట్టుపూర్వోత్తరాలు..తాము ..తమ కుటుంబమంతా ఉద్యమానికి ఎలా అంకితమయ్యాం.. ఎందుకు అడవి బాట పట్టాల్సి వచ్చింది.. ఎందుకు తిరిగి ఇంటిదారి పట్టాం..మా పిల్లలు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారని ఆమె భావోద్వేగంగా మీడియా ముందు వివరించింది. తన కొడుకును చూడక దాదాపు 35 ఏళ్లు అవుతోందని..అతనెక్కడ ఉన్నాడు మాకు ఇంతవరకు తెలీలేదని..మా ఆచూకీ అతనికీ తెలీకుండా పోయిందని ఆమె కన్నీటి మధ్య చెప్పుకొచ్చారు. నా కొడుకును అర్జంట్ గా చూడాలని ఉంది.. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని నాకొడుకును నాకు అప్పగించాలని మీడియా ద్వారా గంగలక్ష్మీ విజ్ఞప్తి చేసింది.!

**ఉద్యమ కుటుంబంలో పుట్టి..ఉద్యమ ఉగ్గు పాలు తాగి పెరిగిన 'చింతకుంట చిచ్చరపిడుగు' మ్యాకల వినోద్ అలియాస్ వికాస్ అలియాస్ నవజ్యోత్ అలియాస్ అనంత్ కోసం జగిత్యాల జిల్లా వాసులు ముఖ్యంగా చింతకుంట గ్రామస్తులు తల్లితో సహా వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.!**







### శీతాకాలం.. పిల్లలను వ్యాధుల నుండి

# రక్షించడానికి ఇలా చేయండి!

శీతాకాలంలో పిల్లలకు రోగనిరోధక శక్తి తగ్గు తుంది. ఎందుకంటే చలి కారణంగా చర్మం పొడిగా మారడం, శ్వాసకోశ సమస్యలు పెరగడం, వైరస్‌లు సులభంగా వ్యాప్తి చెందడం వంటివి జరుగుతాయి. దీనిని ఎదుర్కోవడానికి, వారికి విటమిన్లు, పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారం అం దించడం, తగినంత నిద్ర పోయేలా చూడటం, పరిశుభ్రత పాటించడం వంటివి చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో మీ బిడ్డకు వెచ్చని దుస్తులు ధరించండి.

**పరిశుభ్రత**

శీతాకాలంలో పిల్లల పరిశుభ్రతను కాపాడుకోవడం చాలా ముఖ్యం. చేతులు కడుక్కోవ డం అలవాటు చేసుకోవడం వల్ల అనేక అనారోగ్యా లను నివారించవచ్చు. తినడానికి ముందు,తర్వాత చేతులు కడుక్కోవడం అలవాటు చేయించాలి. ఈ సమయంలో పిల్లల దుస్తులను శుభ్రంగా ఉంచండి. శీతాకాలంలో పిల్లలకు ఎప్పుడూ గోరువెచ్చని నీటితో స్నానం చేయడం నేర్పండి.

**పండ్లు, కూరగాయలు ఇవ్వండి**

శీతాకాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. దీని వలన పిల్లలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో మీ పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడానికి వారికి నిమ్మకాయలు, పండ్లు, కూరగాయలు ఇవ్వండి.

**నీరు ఎక్కువగా తాగడం అలవాటు చేయండి**

శీతాకాలంలో చాలా మంది తక్కువ నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్య పిల్లల్లో కూడా కనిపిస్తుంది. కాబట్టి, హైడ్రేషన్ పై శ్రద్ధ వహించండి. పిల్లలకు సూప్, జ్యూస్, గోరువెచ్చని నీరు అందించండి. మంచి ఆరోగ్యం కోసం, ప్రతి ఉదయం మీ బిడ్డకు గోరువెచ్చని నీరు ఇవ్వండి.

**రోగనిరోధక శక్తిని బలోపేతం చేయండి**

రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి పప్పుధాన్యాలు, ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు, గుడ్లు, గింజలు వంటి పోషకమైన ఆహారాలను వారి ఆహారంలో చేర్చండి. జంక్ ఫుడ్‌ను నివారించండి. అలాగే, వారికి తగినంత నిద్ర, కొంత శారీరక శ్రమ ఉండేలా చూసుకోండి.

# 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం సార్.!



- మావోయిస్టు చీఫ్ దేవ్‌జీ తమ్ముడి కూతురు సీఎంకు భావోద్వేగ లేఖ
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కూ ట్వీట్
- 40 ఏళ్లుగా 'తిపిరి తిరుపతి' కోసం కన్నీళ్లు.. కుటుంబం తీవ్ర మనోవేదన
- 'దేవ్ జీ' నిజంగా పోలీసు కస్టడీలో ఉన్నారా?
- పోలీసులు ఎన్‌కౌంటర్‌కు ప్లాన్ చేస్తున్నారా?
- వైరల్ అవుతోన్న వార్తలు ..
- కోర్టు ముందు హాజరు లేదా సరెండర్ అవకాశం ఇవ్వండని సీఎంకు విన్నపం





తెలంగాణ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ పోలీసు కస్టడీలో ఉన్నారని..ఆయనకు ఎన్‌కౌంటర్ ప్రమాదం ఉందని వైరల్ అవుతున్న వార్తలు కుటుంబాన్ని కలవరపరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన తమ్ముడు తిపిరి గంగాధర్ కూతురు సుమ తిప్పిరి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ఒక భావోద్వేగ లేఖ రాసి ఎక్స్‌లో పోస్టు చేసింది. 40 ఏళ్లుగా పెదనాన్న కోసం మా కుటుంబం ఎదురుచూస్తున్నాం.. మీ కస్టడీలో ఉంటే..ఆయనను కోర్టులో హాజరుపరచండి.. లేదా లొంగిపోయేందుకు అవకాశం ఇవ్వండి..'అంటూ తెలంగాణ సీఎంను..ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను వేడుకుంది.!







### 40 ఏళ్లుగా 'దేవ్ జీ' కోసం కన్నీళ్లు.. కుటుంబం తీవ్ర మనోవేదన

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిప్పిరి కుటుంబం గత నాలుగు దశాబ్దాలుగా తమ పెద్దనాన్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ కోసం ఎదురుచూస్తోంది. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా గుర్తింపు పొందిన ఆయన అండర్‌గ్రౌండ్ జీవితం గడుపుతున్నారు. 'గత 40 ఏళ్లుగా మా కుటుంబం ఆయన కోసం ఎదురు చూడని రోజు లేదండి.. ఆయన కోసం వేచి చూస్తున్న సమయాన్ని మాటల్లో చెప్పలేం'అని సుమ తన లేఖలో రాసింది. ప్రతిరోజూ వినిపిస్తున్న కస్టడీ, ఎన్‌కౌంటర్ వార్తలు కుటుంబాన్ని మానసికంగా కుంగదీస్తున్నాయి.'రోజూ వినిపించే ఈ సమాచారం మా కుటుంబాన్ని తీవ్ర కలిచివేతకు గురిచేస్తోంది' అని ఆమె బాధను పంచుకుంది.

### పోలీసు కస్టడీలో ఉన్నారా.? ఎన్‌కౌంటర్‌కు ప్లానా.? వైరల్ రూమర్లు

గత కొన్ని రోజులుగా 'దేవ్‌జీ పోలీసు కస్టడీలో ఉన్నారు.. త్వరలో ఎన్‌కౌంటర్ జరుగుతుంది.!' అనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ వార్తలు నిజమా కాదా అనే స్పష్టత లేకపోవడం కుటుంబాన్ని మరింత ఆందోళనకు గురిచేస్తోంది. పౌరహక్కుల సంఘాల నేతలు కూడా 'దేవ్‌జీని ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ వేస్తున్నారు'.. అంటూ ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలు తెలంగాణ పోలీసు వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

### కోర్టు ముందు హాజరు లేదా సరెండర్ అవకాశం.. సీఎంకు విన్నపం

సీఎం రేవంత్ రెడ్డిని 'న్యాయం కోసం నిజమైన నాయకులు ముందుండే వ్యక్తి' అని కొనియాడిన సుమ.. 'ఒకవేళ వార్తలు నిజమే అయితే ఆయనను కోర్టులో హాజరుపరచండి.. లేదా లొంగిపోవడానికి అవకాశం ఇవ్వండి' అని మనస్ఫూర్తిగా వేడుకుంది. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కూడా ఇదే లేఖ పంపినట్లు తెలుస్తోంది. 'ఈ ట్వీట్ మీవరకు చేరుతుందని.. మీరు సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నాం సార్' అని లేఖను ముగించింది. కోరుట్లకు చెందిన ఈ సామాన్య కుటుంబం.. 'మీరు తప్పకుండా న్యాయం చేస్తారని విశ్వసిస్తున్నాం' అని రేవంత్ రెడ్డిపై నమ్మకం వ్యక్తం చేసింది.

**ఈ భావోద్వేగ లేఖ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి.. పౌరహక్కుల సంఘాలు, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది రాబోయే రోజుల్లో తేలనుంది.!**

# మీ పిల్లలకు ఈ ఆహారాలను రోజూ పెట్టండి..

### ఇవి బ్రెయిన్ ఫుడ్స్.. వారి తెలివితేటలను పెంచుతాయి..!

ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ఎంతటి తీవ్రమైన పోటీ నెలకొందో అందరికీ తెలిసిన విషయమే. ముఖ్యంగా విద్య, ఉద్యోగ రంగాల్లో కొన్ని కోట్ల మంది ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో ఈ పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే ప్రతి ఒక్కరికి అద్భుతమైన నైపుణ్యాలు ఉండాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. స్కిల్స్ ఉంటే కానీ ఈ పోటీ ప్రపంచంలో నెట్టుకు రాలేకపోతున్నారు. అయితే ఒక మనిషికి స్కిల్స్ ఉండాలంటే అప్పటికప్పుడు అభివృద్ధి చెందడం కష్టం. వాటిని చిన్నప్పటి నుంచే వృద్ధి చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఈ విషయంలో తల్లిదండ్రులు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు పెద్దయ్యాక ఎలాంటి స్కిల్‌ను అయినా సులభంగా నేర్చుకోవాలన్నా, అందరిలోనూ సులభంగా నెగ్గాలన్నా వారికి తెలివితేటలు వృద్ధి చెందేలా చూడాలి. అందుకు గాను పలు ఆహారాలు ఎంతో దోహదం చేస్తాయి. పిల్లలకు తల్లిదండ్రులు ఆ వయస్సు నుంచే రోజూ పలు ఆహారాలను పెడుతుండాలి. దీని వల్ల వారిలో మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి వృద్ధి చెంది తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. పెద్దయ్యాక కూడా అన్నింట్లోనూ, అందరికన్నా ముందే ఉంటారు.




**చేపలు, కోడిగుడ్లు..**

పిల్లల మెదడు అభివృద్ధి చెందేలా చూడడంలో చేపలు ఎంతో దోహదం చేస్తాయి. చేపలను వారికి తరచూ పెట్టడం వల్ల వారి మెదడు వికసిస్తుంది. తెలివితేటలు వృద్ధి చెందుతాయి. పిల్లల మెదడుకు పదును పెట్టేందుకు చేపలు ఎంతగానో దోహదం చేస్తాయి. ముఖ్యంగా మంచినీటి లేదా సముద్రపు చేపలను వారికి తినిపించాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లల మెదడు పనితీరును మెరుగు పరచడంలో ఎంతో సహాయం చేస్తాయి. దీని వల్ల వారి మెదడు యాక్టివ్‌గా మారి ఉత్సాహంగా ఉంటారు. అన్నింట్లోనూ తెలివితేటలను కనబరుస్తారు. అలాగే పెద్దయ్యాక కూడా మిక్కిలి ప్రతిభావంతులుగా మారుతారు. ఇక పిల్లల తెలివితేటలు పెరగాలంటే వారికి రోజూ ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తినిపించినా ఎంతో మేలు జరుగుతుంది. కోడిగుడ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, కోలిన్, లుటీన్, జింక్ వంటి పోషకాలు గుడ్లలో ఉంటాయి. ఇవి పిల్లల్లో యాక్టివ్‌నెస్‌ను పెంచుతాయి. బద్దకం పోయేలా చేస్తాయి. దీంతో వారి మెదడు వికసిస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చదువుతోపాటు ఇతర అంశాల్లోనూ రాణిస్తారు. పెద్దయ్యాక ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు.

**పెరుగు..**

పిల్లల మెదడు అభివృద్ధికి పెరుగు సైతం దోహదం చేస్తుంది. పెరుగును రోజూ వారికి తినిపించాలి. ఇది మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల మెదడుకు అలర్ట్‌నెస్ పెరుగుతుంది. దీంతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి చిన్నారులు ఏ విషయాన్నయినా ఇట్టే నేర్చుకుంటారు. అలాగే చిన్నారులకు పాలకూర, అరటికాయలు, బ్రోకలీ, ఆకుకూరలు వంటి వాటిని కూడా పెడుతుండాలి. ముఖ్యంగా టమాటాలు, బ్లూ బెర్రీలు, బ్లాక్ బెర్రీల వంటి వాటిని వారికి తినిపిస్తుండాలి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా మారి వారు చదువుల్లో రాణిస్తారు. ఇక పిల్లల ఆరోగ్యం కోసం తృణ ధాన్యాలను కూడా వారికి ఇవ్వాల్సి ఉంటుంది. ఓట్స్, బ్రౌన్ రైస్, కినోవా వంటి ఆహారాలను పెడుతుంటే వారికి నిరంతరం శక్తి లభిస్తుంది. దీని కారణంగా వారు ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. నీరసం, అలసట రావు. బద్దకం పోతుంది. వారు అన్నింట్లోనూ చురుగ్గా ఉంటారు. ప్రతిభ కనబరుస్తారు.

**విటమిన్ ఇ..**

పిల్లల మెదడు ఆరోగ్యానికి విటమిన్ ఇ కూడా దోహదం చేస్తుంది. ఇది ఎక్కువగా బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు వంటి వాటిల్లో లభిస్తుంది. కనుక వీటిని పిల్లలకు పెడుతుంటే ఉపయోగం ఉంటుంది. అయితే వీటిని నేరుగా తినిపించకూడదు. నీటిలో నానబెట్టి తినిపించాలి. లేదంటే ఇవి పిల్లల్లో వికారం, వాంతులను కలగజేసే అవకాశం ఉంటుంది. అయితే న్యూట్రిషనిస్టు లేదా డాక్టర్‌ను కలిసి వీటిని పిల్లలకు తినిపిస్తే మంచిది. ఎందుకంటే కొందరికి పలు ఆహారాల వల్ల అలర్జీలు సంభవించే ప్రమాదం ఉంటుంది. కనుక మీ పిల్లలకు ఎలాంటి ఫుడ్స్ పడతాయి అనే విషయాన్ని తెలుసుకుని ఆ ప్రకారం వారికి ఆహారాలను పెడితే దీంతో వారి మెదడు యాక్టివ్‌గా మారి వారి తెలివితేటలు పెరుగుతాయి. దీని వల్ల వారు అన్నింట్లోనూ రాణిస్తారు.

# వన్డేలే నా ఫ్యూచర్..

## టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదు

### విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు



దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో మొదలుపెట్టాడు. వన్డే కెరీర్ లో కోహ్లీకిది 52వ సెంచరీ. మ్యాచ్ తర్వాత, అతను టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి వస్తాడా? అని గత కొంతకాలం నుంచి అడుగుతున్న ప్రశ్నకు సమాధానం చెప్పాడు. తొలి వన్డేలో 135 పరుగులు చేసి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన తర్వాత, కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెడుతున్నానని స్పష్టం చేశాడు. "ఇది ఇలాగే ఉండబోతోంది, నేను ఒకే ఫార్మాట్ ఆడుతున్నాను" అని కోహ్లీ చేసిన ఈ ప్రకటన రన్ మేషిన్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటన్నది తేలిపోయింది. రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేసి తన 52వ వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఇప్పటికీ వైట్ బాల్ కింగ్ తానేనని మరోసారి నిరూపించాడు. అతని ఇన్నింగ్స్ భారత్‌ను పటిష్ట స్థితికి వెళ్లడంతో పాటు ఉత్కంఠపోరులో విజయాన్ని అందించింది. మ్యాచ్ అనంతరం జరిగిన కార్యక్రమంలో టెస్ట్ క్రికెట్‌లోకి మళ్లీ వస్తారా అని ప్రశ్నించగా, కోహ్లీ ఏమాత్రం సంకోచించకుండా, ఇప్పుడు తన శరీరం, మనసు అవసరాలను అర్థం చేసుకున్నానని, ప్రస్తుతం ఒకటి కంటే ఎక్కువ ఫార్మాట్‌లు ఆడటం సాధ్యం కాదని స్పష్టం చేశాడు. టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పేశాడు.కొద్ది రోజుల క్రితం, బీసిసిఐ కొంతమంది అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తిరిగి టెస్ట్ జట్టులోకి తిరిగి తీసుకురావాలని యోచిస్తోందని వార్తలు వచ్చాయి. ఇందులో కోహ్లీ, రోహిత్ పేర్లు ఉన్నాయి. 37 ఏళ్ల వయసులో కోహ్లీ మునుపటిలా అన్ని ఫార్మాట్లలో కొనసాగలేనని భావిస్తున్నాడు. మ్యాచ్‌కు ఒక రోజు ముందు తాను పూర్తిగా విశ్రాంతి తీసుకున్నానని, తద్వారా ఎనర్జీ నిలుపుకున్నానని చెప్పాడు. తన మనస్సు చురుకుగా ఉన్నంత వరకు, శరీరం ఫిట్‌గా ఉన్నంత వరకు, ఆట మరింత సులభం అనిపిస్తుందని" కోహ్లీ పేర్కొన్నాడు. పిచ్ ప్రారంభంలో బ్యాటింగ్‌కు ఈజీ అనిపించిందని, కానీ తర్వాత నెమ్మదించింది. అటువంటి పరిస్థితిలో, అవగాహన, షాట్ సెలక్షన్, అనుభవం చాలా ఉపయోగపడ్డాయి. ప్రాక్టీస్‌పై నమ్మకం ఉంచనని, తన మానసిక బలం, ఆటపై ఉన్న ఇష్టం, డెడికేషన్‌పై నమ్మకం ఉంచుతానని' కోహ్లీ స్పష్టం చేశాడు. తాను కేవలం వన్డేలు మాత్రమే ఆడాలని భావిస్తున్నట్లు కోహ్లీ స్వయంగా ప్రకటించాడు. అంటే 2027 వన్డే వరల్డ్ కప్ కోసం ఒక్క ఫార్మాట్లోనే కొనసాగుతున్నట్లు ఇండైరెక్టుగా కోహ్లీ చెప్పకనే చెప్పేశాడు. దాంతో వన్డే వరల్డ్ కప్ వరకు కోహ్లీ ఆడతాడా అనే ఊహాగానాలకు చెక్ పెట్టాడు.కోహ్లీ ఇదే ఫిట్ నెస్ మెయింటైన్ చేస్తే ఈజీగా మరో మూడేళ్లు క్రికెట్ ఆటగలడు. అందులోనూ కేవలం ఒకే ఫార్మాట్లో ఆడుతున్నందున అంతగా ఒత్తిడి, అలసట సైతం అనిపించవు. మధ్యలో ఏడాదికి రెండు నెలలపాటు ఐపీఎల్ సీజన్ తో బిజీగా ఉంటాడు. కనుక వచ్చే వరల్డ్ కప్ కోహ్లీ లక్ష్యమని తేలిపోయింది. తొలి వన్డేలో రోహిత్ శర్మతో కలిసి 135 పరుగుల శతక భాగస్వామ్యం భారత ఇన్నింగ్స్ ను నిలబెట్టింది. కోహ్లీ సెంచరీ అయితే మరో లెవల్ అనిపించింది.

## విరాట్ సెంచరీకి రోహిత్ సెలబ్రేషన్స్



సౌతాఫ్రికాతో తొలి వన్డేలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీ కదం తొక్కాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ రాంచీ స్టేడియంలో బౌండరీల వర్షం కురిపించాడు. మళ్లీ పాత విరాట్‌ను గుర్తుచేస్తూ, 120 బంతుల్లోనే 135 పరుగులు చేసి క్లాస్ శాశ్వతం అని చాటిచెప్పాడు. విరాట్ సెంచరీ మార్క్ అందుకోగానే బెబ్బులిలా గర్జిస్తూ మైదానంలో సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలో విరాట్ సెంచరీని రోహిత్ శర్మ సెలబ్రేట్ చేసుకున్న తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.99 పరుగుల వద్ద విరాట్ ఫోర్ బాది సెంచరీ పూర్తి చేశాడు. దీంతో విరాట్ స్టేడియంలో సంబరాలు చేసుకుంటే, సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ డ్రెస్సింగ్ రూమ్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ సమయంలో రోహిత్ తన శైలికి భిన్నంగా కాస్త అగ్రెసివ్ మోడ్‌లో కనిపించాడు. విరాట్ సెంచరీ చేయగానే లేచి నిలబడి చప్పట్లు కొడుతూ 'మాస్' లెవెల్‌లో రోహిత్ సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ ఫామ్, ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేస్తున్న వాళ్లకు కౌంటర్ ఇచ్చినట్లుగా రోహిత్ రియాక్షన్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.అయితే రో-కో ద్వయం ఇప్పుడు కేవలం వన్డేల్లోనే ఆడుతోంది. 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనే ఉద్దేశంతోనే ఈ ఇద్దరు స్టార్లు పూర్తి ఫిట్‌నెస్ మెయింటెన్ చేస్తున్నారు. అయితే కొంతకాలంగా ఈ ఇద్దరు ఎంత గొప్పగా ఆడినా, వరల్డ్‌కప్ నాటికి పరిస్థితులు మారతాయని, ఆ జట్టులో ఈ ఇద్దరూ ఉంటారని కచ్చితంగా చెప్పలేం అంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తొలి వన్డేలో రోహిత్, విరాట్ రాణించడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు.

## అరుదైన ఘనతను సొంతం చేసుకున్న రో-కో జోడి

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రాంచి వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో.. టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో భారత్ 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు సాధించింది. అయితే తుది జట్టులో చోటు దక్కించుకున్న రో-కో జోడి ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీ.. భారతదేశం తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జోడీగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో వీరు దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీని అధిగమించారు. సచిన్-ద్రావిడ్ జోడి టీమిండియా తరుపున 391 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో బరిలోకి దిగారు. రాంచి మ్యాచ్‌లో బరిలోకి దిగడంతో రో-కో ద్వయం వీరి రికార్డును బ్రేక్ చేశారు. రోహిత్-కోహ్లీ తాజా మ్యాచ్‌తో కలిపి 392 అంతర్జాతీయ మ్యాచ్‌లో కలిసి బరిలోకి దిగారు. టీమిండియా తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జోడీలు వీరే..

1. రోహిత్ శర్మ - విరాట్ కోహ్లీ - 392 మ్యాచ్‌లు
2. సచిన్ టెండూల్కర్ - రాహుల్ ద్రవిడ్ - 391 మ్యాచ్‌లు
3. రాహుల్ ద్రవిడ్ - సౌరవ్ గంగూలీ - 369 మ్యాచ్‌లు
4. సచిన్ టెండూల్కర్ - అనిల్ కుంబ్లే - 367 మ్యాచ్‌లు
5. సచిన్ టెండూల్కర్ - సౌరవ్ గంగూలీ - 341 మ్యాచ్‌లు
6. విరాట్ కోహ్లీ - రవీంద్ర జడేజా - 310 మ్యాచ్‌లు

## ముచ్చల్‌కు ముందే ప్రేమ వ్యవహారం



క్రికెటర్ స్మృతి మంధానా, బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ వివాహం చివరి నిమిషంలో ఆగిపోవడం తెలిసిందే. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కుతారని పలాష్ తల్లి ఇటీవల మీడియాకు తెలిపారు. కానీ పలాష్ ముచ్చల్ ముందే ప్రేమ వ్యవహారం నడిపించాడని, మంధానాను మోసం చేశాడంటూ లవర్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. వాస్తవానికి పలాష్ ముచ్చల్, స్మృతి మంధానా నవంబర్ 23న వివాహం చేసుకోవాల్సి ఉంది. పెళ్లికి సంబంధించిన వేడుకలు రెండు, మూడు రోజులు ఘనంగా జరిగాయి. వారి హల్దీ, మెహందీ, సంగీత్ వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ అయ్యాయి. కానీ, అకస్మాత్తుగా వారి పెళ్లి వాయిదా పడిందనే వార్తలు వచ్చాయి. స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. దీని కారణంగా, ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. స్మృతి తండ్రి ఆసుపత్రిలో ఉండటంతో, ఆ సమయంలో తాను పెళ్లి చేసుకోలేనంటూ మంధాన తన వివాహాన్ని వాయిదా వేసుకుందని సన్నిహితులు తెలిపారు. ఆ మరుసటి రోజే పలాష్ అస్వస్థతకు లోనయ్యాడని వార్తలు వచ్చాయి. ఇప్పుడు పెళ్లి వాయిదా పడిన తర్వాత పలాష్ ముచ్చల్ తొలిసారి బయట కనిపించాడు. మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ విమానాశ్రయంలో కనిపించాడు. అతను పూర్తి బ్లాక్ ఔట్ ఫిట్ లుక్ లో కనిపించాడు. పలాష్ బ్లాక్ షర్ట్, ప్యాంటు ధరించాడు. చేతిలో పుస్తకం, ఫోన్‌తో కనిపించాడు. పెళ్లి వాయిదా తరువాత తొలిసారి పలాష్ ముచ్చల్ కనిపించడంతో వీడియో చాలా వేగంగా వైరల్ అవుతోంది.స్మృతి మంధాన, పలాష్‌ల పెళ్లి వాయిదా పడిన తర్వాత, పలాష్ క్రికెటర్ స్మృతిని మోసం చేశాడని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. పలాష్ ప్రేమించిన అమ్మాయితో చాట్ చేసినట్లు కూడా వైరల్ అయింది. దీనిపై పలాష్, స్మృతి మంధానా గానీ ఇంకా స్పందించలేదు. పలాష్ కజిన్ పలాష్‌కు మద్దతు ఇచ్చింది. పలాష్ తల్లి సైతం వారి పెళ్లి గురించి అప్‌డేట్ ఇచ్చింది. హిందుస్థాన్ టైమ్స్‌తో మాట్లాడుతూ, స్మృతి తండ్రికి ఆరోగ్యం బాగాలేని కారణంగా పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ మొదటగా చెప్పాడని ఆయన పలాష్ తల్లి అమితా తెలిపారు. స్మృతి మంధానకు తండ్రి అంటే చాలా ఇష్టమని, పలాష్ సైతం ఆయనను చాలా గౌరవిస్తాడని చెప్పారు. స్మృతితో ఉన్నట్లుగానే పలాష్‌తోనూ మంధాన తండ్రి ఎక్కువ సన్నిహితంగా ఉంటాడని తెలిపారు. స్మృతి, పలాష్‌ల పెళ్లి ఆగిపోయిందా, లేక వాయిదా వేశారా అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. మంధాన కుటుంబం నుంచి పెళ్లి గురించి ఎలాంటి స్పందన లేదు. కానీ పలాష్ వైపు నుంచి మాత్రం వివాహ వేడుక త్వరలో జరుగుతుందని చెబుతున్నారు.

## గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ సమావేశం



రాంచీ వన్డేలో సౌతాఫ్రికాపై సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించారు. జట్టు భారీ స్కోర్ సాధించడంలో ఈ ఇద్దరు స్టార్లు బలమైన పునాది వేశారు. సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోయిన పరిస్థితుల్లో, రో-కో టచ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. అయితే సీనియర్లు ఫామ్‌లోకి వచ్చిన నేపథ్యంలో భారత్ హెడ్ కోచ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ సడెన్‌గా మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో రెండో వన్డేకు ముందుగానే ఈ మీటింగ్ ఉండనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండో వన్డే జరగనుంది. ఈ మ్యాచ్ కంటే ముందే ఈ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ హాజరవుతారో లేదో ఇంకా క్లారిటీ రాలేదు. కానీ, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా, జాయింట్ సెక్రటరీ ప్రభ్‌తేజ్ సింగ్, కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది.ఈ సమావేశంలో ముఖ్యంగా రోహిత్- కోహ్లీ భవిష్యత్ గురించే చర్చించే అవకాశం ఉంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా సిరీస్, తాజాగా సౌతాఫ్రికాపై తొలి వన్డేలో రో-కో జోడీ రాణించింది. ఈ నేపథ్యంలో 2027 వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి రోడ్ మ్యాప్, రోహిత్, కోహ్లీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్ టోర్నీ ఉండనుంది. దాంతోపాటు టీమ్ఇండియా ఇటీవల సౌతాఫ్రికాతో 2-0తో టెస్టు సిరీస్ ఓడడంపై రివ్యూ నిర్వహించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా, భవిష్యత్?లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై కీలక సమావేశం జరగనుంది.అయితే విరాట్- రోహిత్ టచ్?లోకి రావడం, భారీ స్కోర్లు సాధిస్తున్న క్రమంలో గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ మీటింగ్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఈ ఇద్దరు టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడానికి గంభీరే కారణం అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అభిమానుల్లోనూ ఈ సమావేశంపై ఆసక్తి ఏర్పడింది.

## క్రికెటర్ రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గొచ్చా?

టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫార్మాట్-నిర్దిష్ట రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు, భారత అభిమానులకు ఇది సహజమైన చర్యగా అనిపించింది, కానీ మే 2025 వచ్చేసరికి, ఇద్దరు దిగ్గజాలు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంతో మొత్తం భారత క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. దీంతో టెస్ట్ అభిమానులు కోహ్లీ రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడంతో, ఒక ఆటగాడు ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. రిటైర్మెంట్, తిరిగి రావడానికి ఐసిసి ఎటువంటి పరిమితిని విధించలేదు. అంటే, ఆటగాడు కోరుకుంటే ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. ఎన్నిసార్లు అయినా జట్టులోకి తిరిగి రావచ్చు. ఆటగాడు తిరిగి వచ్చే పరిస్థితిలో తన బోర్డు, సెలెక్టర్ల నుండి అధికారిక అనుమతి తీసుకోవాలని ఐసిసి చెబుతోంది. ఆడాలా వద్దా అనేది పూర్తిగా కొత్త టీమ్ మేనేజ్‌మెంట్, క్రికెట్ బోర్డు చేతుల్లో మాత్రమే ఉంటుంది. రిటైర్మెంట్ ఎల్లప్పుడూ వయస్సు కారణంగా తీసుకోరు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చు - ఫిట్‌నెస్ తగ్గిపోవడం, పనితీరు ఒత్తిడి, జట్టులో స్థానం గురించి అనిశ్చితి, వ్యక్తిగత కారణాలు, నిరంతరం ఆడుతూ ఉండటం వల్ల కలిగే మానసిక అలసట, వివాదం లేదా విమర్శలకు దూరంగా ఉండటం. ఆటగాళ్ళు కొన్నిసార్లు భావోద్వేగాలలో కూడా నిర్ణయాలు తీసుకుంటారు, తరువాత పరిస్థితులు మారినప్పుడు తిరిగి రావడానికి మార్గం వెతుకుతారు. క్రికెట్ చరిత్రలో, ఆటగాళ్ళు పదేపదే రిటైర్మెంట్ తీసుకున్న, అన్నిసార్లు తిరిగి వచ్చిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. షాహిద్ అఫ్రిది అత్యధిక సార్లు రిటైర్ అయిన ఆటగాడు. అఫ్రిది 2006లో టెస్ట్ క్రికెట్ వదిలేశాడు, ఆ తర్వాత కొన్ని నెలల్లో తిరిగి వచ్చాడు. 2011లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు, కానీ మళ్ళీ తిరిగి వచ్చాడు. అతని కెరీర్ రిటైర్మెంట్- రిటర్న్ కథలా ఉంది. మొహమ్మద్ అమీర్ 2020లో రిటైర్మెంట్ తీసుకుని 2024లో తిరిగి వచ్చాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అమీర్, టీ20 ప్రపంచ కప్ 2024 కోసం తిరిగి రావాలని ప్రకటించి మళ్ళీ చర్చల్లోకి వచ్చాడు. బెన్ స్టోక్స్ 2022లో వన్డేల నుంచి రిటైర్ అయ్యాడు, కాని 2023 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌ను రక్షించడానికి మళ్ళీ వచ్చాడు. కెవిన్ పీటర్సన్ 2011లో వైట్ బాల్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. కొన్ని నెలల తర్వాత తిరిగి వచ్చాడు. ఆటగాడి తిరిగి రావడానికి ఎటువంటి ఆంక్షలు విధించలేదు. ఇది పూర్తిగా సెలెక్టర్లు, బోర్డు, ఆటగాడి ఇష్టతపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఈ రోజు ఒక ఆటగాడు రిటైర్ అయితే, ఈ నిర్ణయం ఎల్లప్పుడూ అంతిమం కాదని అభిమానులు అర్థం చేసుకోవాలి, తిరిగి రావడానికి మార్గం ఎల్లప్పుడూ తెరిచే ఉంటుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను కోహ్లీ గొప్పగా ప్రారంభించాడు. టెస్టు క్రికెట్‌కు తిరిగి వస్తాడా అనే ప్రశ్నకు స్పష్టమైన ముగింపు పలికాడు. మొదటి వన్డేలో 135 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన తర్వాత, తాను ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెడతానని కోహ్లీ స్పష్టంగా చెప్పాడు. "ఇలానే ఉంటుంది, నేను ఒకే ఫార్మాట్‌లో ఆడుతున్నాను" అని కోహ్లీ ప్రకటన తన భవిష్యత్తు ప్రణాళికలను స్పష్టంగా వివరిస్తుంది.

## కోహ్లీ, రోహిత్‌ల అద్భుత ప్రదర్శనతోనే విజయం

### మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసలు

సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల అద్భుత ప్రదర్శనతోనే తొలి వన్డేలో టీమిండియా విజయం సాధించిందని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. కోహ్లీ, రోహిత్‌లు విఫలమై ఉంటే టీమిండియా ఓటమిపాలయ్యేదని తెలిపాడు. సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన తొలి వన్డేలో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆదిలోనే ఓపెనర్ యశస్వి జైస్వాల్ వికెట్‌ను కోల్పోగా.. కోహ్లీ-రోహిత్ అద్భుతమైన భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు. రెండో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. కోహ్లీ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఈ ఇద్దరి అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా 349 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది.అనంతరం సౌతాఫ్రికా బ్యాటర్లు విజయం కోసం ఆఖరి వరకు పోరాడారు. కానీ కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా అద్భుత బౌలింగ్‌తో జట్టుకు విజయాన్నందించారు. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. కోహ్లీ, రోహిత్ లేకుంటే టీమిండియా ఓటమిపాలయ్యేదని తెలిపాడు.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ త్వరగా ఔటై ఉంటే తొలి వన్డేలో టీమిండియా ఓటమిపాలయ్యేది. కోహ్లీ, రోహిత్ రాణించకుంటే టీమిండియా భారీ స్కోర్ చేసేది కాదు. 300, 350 రన్స్ చేయకుండా సౌతాఫ్రికా ఈజీగా భారత్‌ను ఓడిస్తుంది. ఈ గెలుపు క్రెడిట్ పూర్తిగా రోహిత్, విరాట్ కోహ్లీదే.యువ ఆటగాళ్లు, కుర్రాళ్లను జట్టులోకి తీసుకురావడం గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. కానీ వారు కనీసం 200 పరుగులు కూడా చేయలేరు. కాబట్టి జట్టుకు విజయాలు కావాలంటే కోహ్లీ, రోహిత్‌లను జట్టులో కొనసాగించాల్సిందే. విరాట్ కోహ్లీ సెంచరీతో ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతను ఏడు సిక్సర్లు కొట్టగా.. రోహిత్ శర్మ మూడు సిక్సర్లు బాదాడు. వారు ఒక కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సిరీస్‌కు ముందు సిడ్నీలోనూ వారు ఇదే తరహాలో రాణించారు.సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ పరాజయం అనంతరం భారత జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ విజయం ఉపశమనం కలిగించింది. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నట్లు కోహ్లీ, రోహిత్ అవసరం జట్టుకు ఉంది. కోహ్లీకి 37, రోహిత్‌కి 38 ఏళ్ల వయసు. అయినా వారు అద్భుతంగా ఆడారు. వారు గనుక పరుగులు చేయకపోయి ఉంటే సౌతాఫ్రికా ఈ మ్యాచ్‌ను చాలా సునాయసంగా గెలిచేది.'అని మహమ్మద్ కైఫ్ పేర్కొన్నారు.

# బలగం వేణు ఎల్లమ్మ

## త్వరలోనే హీరో పేరు వెల్లడిస్తామన్న దిల్ రాజు



'ఎల్లమ్మ' సినిమా అనౌన్స్ చేసిన రోజు నుంచి ఈ చిత్రాన్ని వరుస ఇబ్బందులు వెంటాడుతున్నాయి. దర్శకుడు వేణు యెుడుగంటి రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ పట్ల భారీ అంచనాలు ఉండగా, రెండేళ్లుగా హీరో ఎవరు అనే విషయంలో మాత్రం గందరగోళం కొనసాగుతోంది. మొదట ఈ సినిమాలో నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్నాడని ప్రకటించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ కూడా విడుదల చేశారు. అయితే అనుకోని కారణాల వల్ల నాని ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. తర్వాత ఈ చిత్రంలో నటించేందుకు శర్వానంద్ ఎంట్రీ ఇచ్చారు. కొంతకాలం తర్వాత ఆయనే తప్పుకున్నారు. అనంతరం నితిన్ హీరోగా ఫిక్స్ అయిపోయారని, షూటింగ్ కూడా త్వరలో ప్రారంభమవుతుందని నితిన్ స్వయంగా ప్రకటించారు. కానీ కొన్ని రోజులకే ఆయనను కూడా ఈ చిత్రం నుంచి తప్పించారని సమాచారం. ఇలా వరుసగా ముగ్గురు హీరోలు మారడంతో 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ భవిష్యత్తుపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో చివరకు ఈ చిత్రానికి సంబంధించి నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. గోవాలో జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. ఎల్లమ్మ సినిమాకు హీరో ఇప్పటికే ఫైనల్ అయ్యాడు. త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. అలాగే హీరోయిన్ వివరాలు కూడా డిసెంబర్‌లో వెల్లడిస్తాం. మా బ్యానర్ నుంచి 2026లో ఆరు సినిమాలు రిలీజ్ అవుతాయి. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాం. ప్రస్తుతం 'రౌడీ జనార్ధన్' షూటింగ్ జరుగుతోంది' అని తెలిపారు. దీంతో 'ఎల్లమ్మ' సినిమాను ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది నిజంగా గుడ్ న్యూస్. ఇన్ని మార్పుల తర్వాత కూడా ప్రాజెక్ట్ నిలిచేలా ఉండటం మేకర్స్ నమ్మకాన్ని చూపిస్తోంది. ఇప్పుడు అందరి చూపు కొత్త హీరో, హీరోయిన్ ఎవరన్న దానిపైనే ఉంది. ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుంది అనే దానిపై కూడా త్వరలోనే క్లారిటీ రానుంది. కొద్ది రోజుల క్రితం బలగం అనే చిత్రంతో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన వేణు ఇప్పుడు తన రెండో చిత్రంతో ఎలాంటి విజయం అందుకుంటాడో చూడాలి.







# రాజ్ నిడుమోరుతో సమంత ఏడడుగులు

## రూమర్స్‌ను నిజం చేసిన జంట

టాలీవుడ్ స్టార్ నటి సమంత గత కొన్ని రోజులుగా నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. అందుకు కారణం రెండో పెళ్లే. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్సే నిజమయ్యాయి. సామ్-రాజ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కోయంబత్తూర్‌లోని ఇషా యోగా సెంటర్లో గల లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం జరిగింది. దక్షిణాది సంప్రదాయం ప్రకారం వీరు పెళ్లి చేసుకున్నారు. ఎరుపు రంగు కంచిపట్టు చీరలో సమంత ఎంతో అందంగా రెడీ అయ్యారు. ఉదయం నిశ్చితార్థం, ఆ వెంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ఈ శుభవార్తను సమంత ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ మేరకు పెళ్లి ఫొటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు సామ్-రాజ్ జంటకు శుభకాంక్షలు చెబుతున్నారు. పలువురు సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.



# దర్శకుడు శాంతారామ్ బయోపిక్

## సంధ్య పాత్రలో ప్రముఖ నటి తమన్నా





నటి తమన్నా భాటియా వరుసగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విభిన్నమైన పాత్రలతో జోరు మీదున్నారు. ఇటీవల ఓదెలా 2లో శక్తివంతమైన పాత్రతో, అలాగే అజయ్ దేవగన్ నటించిన రైడ్ 2లో ఆకట్టుకునే రోల్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆమెకు ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చినట్టు చిత్ర పరిశ్రమలో టాక్ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ..వీ. శాంతారాం జీవితకథ ఆధారంగా బయోపిక్ రూపొందించనుండగా, అందులో తమన్నా ఒక ముఖ్య పాత్రలో కనిపించ బోతున్నారు. అందులో ఆమె, శాంతారం భార్య అయిన ప్రముఖ నటి సంధ్య పాత్రను పోషించనున్నట్లు చెప్పుకుంటున్నారు. హిందీ, మరాఠీ సినిమాల్లో సాంధ్య ఓ ప్రముఖ నటి. వీ. శాంతారాం దర్శకత్వంలో ఆమె నటించిన అనేక చిత్రాలు అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. అందువల్ల సాంధ్య పాత్ర ఈ బయోపిక్‌లో అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నారు. ఈ బయోపిక్‌కు 'చిత్రపతి వీ. శాంతారాం' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది వీ. శాంతారాం పాత్రలో నటించనున్నాడు. ఆయన కెరీర్‌లో ఇది భిన్నమైన, ప్రతిష్టాత్మక పాత్ర అవుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. ఈ చిత్రాన్ని 'నటసామ్రాట్' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, పాత్రల లోతును చూపడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం దృష్ట్యా ఈ సినిమా కూడా ప్రత్యేకంగా నిలవొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విన్న వెంటనే తమన్నా ఈ పాత్రపై ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా పాత్రలు ఎంపికకి కొత్త ప్రాధాన్యం ఇస్తున్న ఆమెకి, ఈ పాత్ర మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని సమాచారం. వీ. శాంతారాం సినీరంగానికి చేసిన సేవలు, ఆయన వినూత్న ప్రయోగాలు, వ్యక్తిగత జీవితం ఇలా ఎన్నో అంశాలను ఈ బయోపిక్‌లో చూపించనున్నారు. ఈ చిత్రం బాలీవుడ్‌లో మరో ప్రతిష్టాత్మక బయోపిక్‌గా నిలుస్తుందని, అలాగే తమన్నా నటనకు కొత్త మైలురాయి అవుతుందని అభిమానులు, ఫిల్మ్ సర్కిల్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

# అఖండ-2 విడుదలపై అభిమానుల్లో ఉత్కంఠ



డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య విడుదల కానున్న నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2- తాండవం చిత్రంపై ప్రేక్షకుల్లో రోజు రోజుకి ఉత్కంఠ పెరుగుతోంది. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన తొలి పార్ట్ ఘన విజయంతో రెండో భాగంపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అయితే సినిమా విడుదలకు కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా, మూవీ టీమ్ అర్ధరాత్రి సడెన్‌గా ఫుల్ జ్యూక్‌బాక్స్‌ను రిలీజ్ చేసి అభిమానులను సంబరాల్లో ముంచెత్తింది. మొత్తం 9 పవర్‌ఫుల్ అండ్ ఎనర్జిటిక్ ట్రాక్‌లు ఈ ఆల్బమ్‌లో చేర్చారు. విడుదలైన వెంటనే యూట్యూబ్, సోషల్ మీడియాలో ఈ పాటలు ట్రెండ్ అవుతూ, కామెంట్లతో అభిమానులు ముంచెత్తుతున్నారు. తొలి భాగంలా ఈ సారి కూడా మ్యూజిక్ ఆల్బమ్ భక్తిరసంతో పాటు మాస్ వైబ్స్‌ను పంచుతూ ప్రేక్షకులను కనెక్ట్ చేస్తోందనే అభిప్రాయాలు వస్తున్నాయి.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
2 డిసెంబర్ 2025



# అపోలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ నూతన కార్యాలయం ప్రారంభం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) : చిత్తూరు, డిసెంబర్ 01:** ది అపోలో యూనివర్సిటీలోని డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి నాలెజ్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ నూతన కార్యాలయం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. విశ్వవిద్యాలయం అభివృద్ధి- విద్యా పరిపాలనలో నాణ్యత - ఆధునిక వసతుల విస్తరణలో భాగంగా నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ది అపోలో యూనివర్సిటీ ప్రగతిలో ఇది మరో ముఖ్య మైలురాయి. టెక్నాలజీ రంగంలో అత్యుత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ నిరంతరం నవ్యపంథాలో ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ జగదీశన్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సేతురామ సుబ్బయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఫ్యాకల్టీ సభ్యులు, అకడమిక్ కోఆర్డినేటర్లు, పరిపాలనా సిబ్బంది కార్యక్రమానికి హాజరై తమ సంతోషం వ్యక్తం చేశారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అభివృద్ధికి, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి, పరిశోధన-నూతన ఆవి ష్కరణలకు ఈ నూతన కార్యాలయం మరింత ప్రోత్సాహం కలిగిస్తుందని వారు తెలిపారు. కార్యక్రమం అనంతరం అతిథులు నూతన కార్యాలయాన్ని పరిశీలించి, ఏర్పాటు చేసిన సదుపాయాలను అభినందించారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దు

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వసతిగృహాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో తరచూ చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కీలక ప్రశ్న వేశారు. గత ఏడాది కాలంలో తిరుపతి పార్లమెంటు పరిధిలోని నాయుడుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి తోపాటుగా రాష్ట్రంలో జరిగిన పలు సంఘటనలు తనను తీవ్రంగా కలచివేశాయని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. పరిశుభ్రత లోపం, పాడైన ఆర్‌ఓ ప్లాంట్లు, శుభ్రం చేయని నీటి ట్యాంకులు, వంటగది పరిశుభ్రత లోపం వంటి కారణాల వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న నేపథ్యంలో ఎంపీ ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం వంటి వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సమాచారం గురించి ప్రస్తావిస్తూ, ఇటీవల కొన్ని పాఠశాలలలో నీరు, ఆహారం కలుషితం కావడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రి స్పష్టం చేశారు. అయితే, వారందరికీ వైద్య చికిత్స అందించి డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో




తనిఖీలు నిర్వహించి, లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దినట్లు తెలిపారు. ఈ సమాధానంపై తిరుపతి ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ ఇచ్చిన సమాధానానికి భిన్నమైన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొని ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగక ముందే చర్యలు తీసుకొంటే సమస్య ఉండేది కాదన్నారు. ఇప్పటికీ చాలా వసతి గృహాలలో కనీస వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. తప్పులు సరిదిద్దక పోగా ఇలా కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించేలా నివేదికలు పంపుతున్నారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అమలులో ఉన్న ప్రధాన మంత్రి పోషణ శక్తి నిర్మాణ పథకం వివరాల తోపాటుగా పాఠశాలల్లో భోజన నాణ్యత, భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల గురించి మంత్రి వివరిస్తూ, ఈ పథకాన్ని అమలు చేయడం, ప్రతిరోజూ విద్యార్థులకు పోషకాహారంతో కూడిన వేడి భోజనం అందించడం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పాఠశాలలు, వసతిగృహాలలో ఖచ్చితంగా పాటించాల్సిన పలు నియమాలు, సూచనలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అగ్‌మార్క్ నాణ్యత గల సరుకులు కొనుగోలు చేయడం, వంట కార్మికులకు శిక్షణ ఇవ్వడం, వండిన ఆహారం పిల్లలకు అందించే ముందు ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో రుచి చూసే విధానం, అలాగే ఆహార నమూనాలను గుర్తింపు పొందిన ప్రయోగశాలలలో పరీక్షించడం వంటి చర్యలు అందులో భాగమని వివరించారు. అదే విధంగా, ఎఫ్‌సీఐ మంచి నాణ్యత గల ధాన్యం సరఫరా చేయడం కూడా ఈ మార్గదర్శకాలలో భాగమని పేర్కొన్నారు. అలాగే ఆహార భద్రతపై అవగాహన పెంపుకోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ తయారు చేసిన ఫుడ్ సేఫ్టీ గైడ్‌బుక్, ఆహారంలో కల్తీ పరీక్షించే పద్ధతులపై వీడియోలు, అలాగే మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు అందుబాటులో ఉంచినట్లు మంత్రి వెల్లడించారు.

# అభ్యర్థులు... ఐదు దాటితే అంతే సంగతులు

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



**నేటి సాక్షి, నల్లబెల్లి డిసెంబర్ 01 :** స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడే అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ డిసెంబర్ 2వ తారీఖున సాయంత్రం 05 గంటలు దాటితే అంతే సంగతులు జిల్లా కలెక్టర్ సత్య సారద మండల అధికారులకు ఆదేశించారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణన కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలో రెండవ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నాలుగు మండలాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. బ్యాంకుల జీరో అకౌంట్ వల్ల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూడాలని బ్యాంకు అధికారులకు సూచించారు. డిసెంబర్ 02వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థులు గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్నోళ్లకే అవకాశం ఉంటుందంటూ నిమిషం లేట్ అయిన లోపలికి ప్రవేశం ఉండదు అంటూ 05 గంటల తర్వాత వచ్చిన వాళ్ళ అభ్యర్థుల నామినేషన్ పత్రాల స్వీకరణ తీసుకోకూడదంటూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడిఓ సుభానివాస్ ఎస్సై వి గోవర్ధన్, ఎన్నికల అధికారులు, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు షాక్



- అందెల శ్రీరాములు గారి సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు
- మహేశ్వరం మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం షశీం - శ్రీరాములు అందెల

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 1:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మొహబత్ నగర్ గ్రామంలోని కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు మండల బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సమన్వయంతో ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో కేతావత్ రవి నాయక్ సహచరులతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, గ్రామీణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తుమ్మటి కృష్ణ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొర చక్రు, కొర బాబుల నాయక్, లాలూ నాయక్, ఆంజనేయులు, దేవేందర్ శేఖర్, శ్రీకాంత్, శ్రీనాథ్, అనిల్, ప్రవీణ్, నరేందర్, కుమార్, శివ, బన్నీ, విజయ్, శ్రీధర్, భాస్కర్, చిన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల రామాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ప్రాకారం నిర్మాణ పనులకు శంకుస్థాపన



**నేటి సాక్షి :జిన్నారం (గుమ్మడిదల) :** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో గల రామాలయం పునర్నిర్మాణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం హానర్ ల్యాబ్ పరిశ్రమ సహకారంతో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయం ప్రాకారం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయాన్ని దైవత్వం ఉట్టిపడేలా పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి, పరిశ్రమ ప్రతినిధి రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు

# మొబైల్ ఫోన్ పోతే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయండి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in CEIR అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి అని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 28 లక్షల విలువగల 136 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని CEIR ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ ఎయిడ్స్ దినోత్సవం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 1 :** చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఇంటర్నేషనల్ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ జయప్రకాశ్ అధ్యక్షతన %చీూ% ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ ఆధ్వర్యం లో ఇంటర్నేషనల్ ఎయిడ్స్ డే ను నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,యవ్వనం లో క్రమ శిక్షణ తో,నైతిక విలువలు కలిగి ఉండాలని తెలియజేశారు. సెల్ ఫోన్లను విజ్ఞానం మేరకే వినియోగించాలని,అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని వివరించారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు,నివారణా చర్యల గురించి తెలియజేశారు. కళాశాల ప్రాంగణం నుండి భారీ ర్యాలీని నిర్వహించారు. మానవ హారం తో చౌడేపల్లి బస్టాండ్ నందు ఎయిడ్స్ వ్యాధి కి సంబంధించిన నినాదాలు చేశారు. అధ్యాపక బృందం,కె సుబ్రహ్మణ్యం, సురేష్, రవి, నౌషద్, ఆదినారాయణ బాల,పోలీరెడ్డి,డాక్టర్ చంద్ర, ఆశ అనురాధ, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

## గోడపత్రిక ఆవిష్కరణ...

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** 18వ అఖిలభారత మహాసభలు ఈనెల 30 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రగిరి పట్టణంలో మహాసభలు గోడ పత్రిక ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయ చంద్ర మాట్లాడుతూ దేశ నల్ల మూలల నుండి కాకులు తీరిన కార్మిక యోధులు ఈ మహాసభకు విచ్చేస్తున్నారు. ఈ మహాసభకు దేశంలో ఉన్నటువంటి ప్రతినిధులు 2500 మంది పాల్గొంటున్నారు లక్షల మందితో జనవరి 4వ తేదీ న విశాఖపట్నంలో పెద్ద బహిరంగ సభ జరుగుతున్నది. ఈ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేయడం జరుగుతున్నది. ఈ మహాసభల్లో కార్మికులకు తీవ్ర నష్టం కలిగే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది దానికి వ్యతిరేకంగా పోరాటం రూపొందించడం జరుగుతుంది . అదేవిధంగా కార్మికులకు వేతనాలు పెంపుదలపై చర్చించడం జరుగుతుంది . కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఆందోళనలను చేయడం జరుగుతుంది. అసంఘటిత కార్మికుల సమస్యలపై సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం వర్తింపుచేయాలని ఇలా అనేక కార్మిక సమస్యలపై మహాసభలో తీర్మానం చేస్తున్నారు. కాబట్టి ఈ మహాసభల్లో ప్రజలు కార్మికులు కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు చంద్రగిరి మండల కన్వీనర్ యుగంధర్ ప్రకాష్ రామ్మూర్తి పెంచలయ్య చిరంజీవి గురు రెడ్డి మల్లికార్జున నరసింహ మల్లీ తదితరులు పాల్గొన్నారు.



# బోయకొండ దేవస్థానంలో ఆన్లైన్ సేవలు ప్రారంభం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 1 :** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆన్లైన్ సేవలను ప్రారంభించినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు బోయకొండ గంగమ్మ దేవస్థానం దర్శనం కోసం వచ్చే యాత్రికులకు సౌలభ్యం కోసం ఆన్లైన్ వసతి కల్పించినట్లు ఆయన వివరించారు డబ్ల్యు డబ్ల్యు డాట్ ఏపీ టెంపుల్స్ డాట్ ఓఆర్జి వెబ్సైట్ను లేదా మన మిత్ర వాట్సాప్ నెంబర్ 95523 00 009 వాట్సాప్ ను సందర్శించి పలు సేవలను పొందవచ్చును అన్నారు టిక్కెట్టు దర్శనం వసతి సౌకర్యం నమోదు చేసుకోవచ్చని సదరు టికెట్ ఆన్లైన్ నందు నమోదు చేసుకున్న భక్తుల యొక్క ఆధార్ కార్డు ఇతర వివరములు కౌంటర్ నందు పరిశీలించి వెంటనే భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు ఆన్లైన్ ద్వారా టికెట్లను నమోదు చేసుకున్న భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ వసతి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు భక్తులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని శీఘ్ర దర్శనం పొందవచ్చును అన్నారు అంతేకాకుండా అమ్మవారి దర్శనం సేవలు ప్రసాదములు వసతి సదుపాయము కొరకు ఆన్లైన్ సేవలు వినియోగించగలరని ఆయన కోరారు

# దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ భూమిని కాపాడండి.

### సిపిఐ నేతల వినతి.



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1:** గాజులరామారం సర్కిల్ లోని దేవేందర్ నగర్ లో డబల్ బెడ్ రూమ్ కి అనుకోని ఉన్న భూమి ప్రభుత్వానిదేనని గతంలో కబ్జా చేస్తే అప్పటి ఎమ్ ఆర్ ఓ గౌతమ్ కూల్చివేశారని కానీ నేడు మళ్ళీ దాన్ని కోర్ట్ ఆర్డర్ పేరుతో కబ్జాచేసారాని కానీ అది ప్రజల ఉపయోగం కోసం ప్రభుత్వం విడిచి పెట్టిందని కావున వెంటనే ఏడి సర్వే చేసి స్థలానికి కాపాడాలని నేడు ఎమ్ ఆర్ ఓ లేనందుకు వల్ల ఆర్ ఇది కలీమ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండలం కార్యదర్శి స్వామి,కోశాధికారి సదానంద్, జంబూ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మహాధర్నా కరపత్రం ఆవిష్కరణ

### కదం తొక్కిన జర్నలిస్టులు సమస్యలు పరిష్కరించాలని మహాధర్నా కరపత్రం విడుదల



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 01:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలో.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన మహాధర్నా కరపత్రంను ఆవిష్కరించడం జరిగింది జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రంగారెడ్డి జిల్లా యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ సంయుక్త కార్యదర్శి బొల్లంపల్లి ఆంజనేయులు, కే మహిపాల్ రెడ్డి, జయంత్, కే ప్రమోద్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం విజయవంతం



- **చంద్రగిరిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం విజయవంతం.**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంస్థాగత నిర్మాణ కార్యక్రమం చంద్రగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఐరాల లోకేష్ రెడ్డి అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జై కుమార్ మాజీ ఎంపీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ చిత్తూరు జిల్లా అబ్జర్వర్ హాజరయ్యారు. లోకేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని మండల స్థాయి మరియు గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ రాబోవు రోజుల్లో చంద్రగిరి నియోజకవర్గాన్ని జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జయకుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఇన్చార్జిగా ఎవరైతే మీకు బాగుంటుంది అనిపిస్తే వారి పేర్లు మా దగ్గర ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లోకేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల లోకేష్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, డాక్టర్ జై కుమార్ మాజీ ఎంపీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ చిత్తూరు జిల్లా అబ్జర్వర్,దుర్గారెడ్డి రాంభూపాల్ రెడ్డి ఏ పి సి సి వైస్ ప్రెసిడెంట్ చిత్తూరు జిల్లా ఇంచార్జ్, డాక్టర్ దామోదర్ ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ ,పోటుగారి భాస్కర్ చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్,టిక్కీ రాయల్ చిత్తూరు సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ , చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ ఆత్మీయ, అభినందన సభ

- **నందికొట్కూరులో భారీ జన సందోహం మధ్యన ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ వేల్పుల ఆనంద్ కుమార్ ఆత్మీయ, అభినందన సభ.**



**నేటి సాక్షి 01 నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని, సి ఎస్ ఐ స్కూల్ ఆవరణలో జరిగిన (ఐఆర్ఎస్ ) ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ ఆత్మీయ, అభినందన సభకు నందికొట్కూరు, శ్రీశైలం నియోజక వర్గాల అభిమానులు రాజకీ యాలకతీతంగా, కులమతాలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని, పోటాపోటీగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఉదయము పాములపాడు, కొత్తపల్లి, ఆత్మకూరు, వెలుగోడు మండలాల నుండి వేల్పుల ఆనంద్ కుమార్ సైన్యం గట్టు.శంకర్ గౌడ్, వెలుగోడు గ్రామ సర్పంచ్ వేల్పుల.జయపాల్, ఎల్లగౌడు, వారి టీం ఆధ్వర్యంలో వాహనాలలో వచ్చిన వారికి పాములపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర టిఫిన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మీద మండలాల వారికి ఆయా ప్రాంతాల్లో వేల్పుల సైన్యం ఆధ్వర్యంలో టిఫిన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వాహనాలు ర్యాలీగా పాములపాడు నుండి నందికొట్కూరు పట్టణంలోని, కర్నూలు రోడ్డులో ఉన్న మార్కెట్ యార్డ్ దగ్గరకి వెళ్లి ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ వేల్పుల ఆనంద్ కుమార్ కు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి మేల తాళాల మధ్యన, డీజే మధ్యన బాణాసంచా పేలుస్తూ ఐఆర్ఎస్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ ఊరేగింపుగా అభిమానులు తీసుకొని వెళ్లగా, ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సి ఎస్ ఐ స్కూలు దగ్గర ఆయనకు రెండు నియోజకవర్గాల అభిమానులు, వేల్పుల సైన్యం, ప్రజలు భారీ గజమాలతో ఆత్మీయ అభినందన సభకు స్వాగతం పలకడం జరిగింది. ఫంక్షన్ హాల్ లో ఆయనకు, ఆయన సతీమణికి ఆత్మీయ అభినందన సభ స్టేజి పైకి అంబేద్కర్ కళాకారుల బృందం, ప్రత్యేక మేళ వాయిద్యం ద్వారా తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ అందరిని అలరించడం జరిగింది. వేల్పుల ఆనంద్ కుమార్ వెలుగోడు గ్రామంలో పుట్టి, ఆయన విద్యాభ్యాసం, ఆయన ఉద్యోగ ప్రస్థానం నుండి ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ గా ఎదిగిన విధానం గురించి డాక్యుమెంటరీ చూపించడం జరిగింది. ఈ సందర్భంగా సభలో సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ డి.నాగన్న మాట్లాడుతూ ఐఆర్ఎస్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ పేదరికంలో పుట్టి, ఉన్నత స్థాయికి ఎదిగి కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల వారికి తమ సహాయ సహకారాలు అందిస్తూ, తన సమాజ సేవా కార్యక్రమాల ద్వారా చిరుకాలంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతలు పొంది, అందరి ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. నేటి రాజకీయాలలో ఇటువంటి మేధావులు రాజకీయాలలోకి వచ్చి భ్రష్టు పట్టిన ఈ సమాజాన్ని రూపురేఖలు మార్చాలన్నారు. ఈ ఆత్మీయ, అభినందన సభలో ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ వేల్పుల ఆనంద్ కుమార్ కు నందికొట్కూరు, శ్రీశైలం నియోజవర్గాలలోని అన్ని మండలాల నుండి వచ్చిన అభిమానులు, స్నేహితులు, వేల్పుల సైన్యం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, ఉద్యోగస్తులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, బంధుమిత్రులు, స్నేహితులు, పెద్ద సంఖ్యలో వచ్చి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, ఘనంగా సన్మానించి, పోటాపోటీగా ఫోటోలు దిగడం జరిగింది. ఆయన అన్ని రంగాలలో ఉన్నత పదవులు సాధించాలని ఆశీర్వదించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి విందు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేల్పుల ఆనంద్ కుమార్ అభిమానులు, వేల్పుల సైన్యం స్వామిదాసు, రవికుమార్, పిడి నాగేంద్ర, డాక్టర్ వెంకట్ దామగట్ల ఏసన్న, తలారి రాజు, రమేష్, మల్లయ్య, నాగన్న, జూపాడుబంగ్లా గోపాల్, సుదర్శనము, నక్కా మల్లయ్య, ఎర్రన్న, గోవర్ధన్, నారాయణ, శివ, సుంకన్న, పాములపాడు మండలం వినోద్ కుమార్, దక్కా శ్రీకాంత్, ఓబన్న గౌడ్, రెండు నియోజకవర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి



- **నామినేషన్ల గ్రామపంచాయతీలను పరిశీలించిన : కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నేతీసాక్షి, మిర్యాలగూడ :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నియమాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నాగార్జున సాగర్ పరిధిలోని పెద్దవూర, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నామినేషన్ల ప్రక్రియను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు విధులు నిర్వహించాలని, నామినేషన్లు, ఉపసంహరణ, ఎన్నికలు జరిగే వరకు పటిష్ట బందోబస్తు, నిఘా ఉంచాలని, ఎన్నికల్లో 2పాల్గొనే వారికి ఎన్నికల నియమ నిబంధనలు నోటీస్ బోర్డ్ లో ఉంచాలని అధికారులకు సూచించారు. వారి వెంట తహశీల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
2 డిసెంబర్ 2025


# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు వేగవంతం చేయండి

**కమిషనర్ శశాంక్ ఆదేశాలు.**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 01:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక్ ఐఏఎస్ అధికారులు ఆదేశించారు. సోమవారం ఆయన రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ & కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌లతో కలిసి అన్ని విభాగాల హెడ్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమ్మిట్‌కి వచ్చే దేశీయ, అంతర్జాతీయ అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందించేలా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యుత్, ఇంటర్నెట్, రవాణా, త్రాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, హెలిప్యాడ్లు వంటి వ్యవస్థల్లో అంతరాయం లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పారు. సమ్మిట్ రూట్ల వెంట పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. సమీక్షలో ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, హెచ్‌ఎంవీఎస్‌ఎస్‌బీ ఎండి కె. అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, ఆర్ & బి, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం టిడబ్ల్యూజెఎఫ్ ధర్నా



- **కొత్త అక్రిడేషన్లు- ఇళ్ల స్థలాలు - ఆరోగ్య భీమా పునరుద్ధరణ - పత్రికలకు రక్షణ చర్యలు వెంటనే అమలు చేయాలని డిమాండ్**

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్, డిసెంబర్ 01:** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపుతో సోమవారం హైదరాబాద్‌లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్దఎత్తున జర్నలిస్టులు చేరి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్**

ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రాథమిక అవసరాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా కొత్త అక్రిడేషన్ల జారీ ప్రక్రియ నిలిచిపోవడంతో మీడియా ప్రతినిధులు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**ఆరోగ్య భీమా పునరుద్ధరణ - ఇళ్ల స్థలాలు కోరిన జర్నలిస్టులు**

జర్నలిస్టులకు ఆరోగ్య భీమా విధానాన్ని తక్షణం పునరుద్ధరించాలని, మీడియా వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని నేతలు డిమాండ్ చేశారు.

**చిన్న మధ్యతరహా పత్రికలకు రక్షణ చర్యలు అవసరం**

సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వం ఆదుకోవాలని, పత్రికలకు ఇవ్వాల్సిన అడ్వర్టైజ్మెంట్ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అధికారులు ముందు ఉంచారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని టిడబ్ల్యూజెఎఫ్ నేతలు స్పష్టం చేశారు.

# గ్లోబల్ సమ్మిట్ పనులను పరిశీలించిన కిచ్చెన్న

- **శరవేగంగా రోడ్ల విస్తరణ, అలంకరణ, విద్యుత్ పనులు**
- **శాఖాధికారుల మధ్య సమన్వయం- నిరంతరం కేఎల్ఆర్ పర్యవేక్షణ**



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 01:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..తెలంగాణ రైజింగ్ – 2025 భాగంగా డిసెంబర్ 8,9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ పనులను మరోసారి పరిశీలించారు మహేశ్వరం నియో జకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రోడ్ల విస్తరణ, మరమ్మతులను ఆసాంతం కలియ దిరిగారు. అనంతరం మీరాన్ పేటలో 100 ఎకరాల్లో జరుగుతున్న పగోడాలు (గుడారాలు), విద్యుత్ అలంకరణ పనులను కెఎల్ఆర్ చూశారు. ఫ్యూచర్ సిటీకి మణిహారంగా నిలవనున్న గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతం చేసేలా అన్ని శాఖల మధ్య సమన్వయం, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని కిచ్చెన్న సూచించారు. వచ్చే అతిథుల హెలిప్యాడ్లు, వాష్ రూమ్స్, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని ఉన్నతాధికారులను లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి కోరారు. 330 ఫీట్ల రోడ్డు సహా మెట్రో, అమరావతి, బెంగళూరు, ఓడరేవు, హైస్పీడ్ రైళ్లు, విమానాల కెనెక్టివిటీని ఫ్యూచర్ సిటీకి అనుసంధానం చేస్తే... గొప్ప మహానగరంగా మహేశ్వరం అభివృద్ధి చెందు తుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అన్నిరంగాల్లో ఉన్న గొప్ప వ్యక్తులు, ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానిస్తున్నారని... అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సదస్సు జరిగేటప్పుడు ఫ్యూచర్ సిటీకి రావొద్దని మరోసారి కెఎల్ఆర్ స్పష్టం చేశారు

# తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి



- **గాజులరామారం చౌరస్తాలో పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి...**
- **తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకు ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాలి**

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్,డిసెంబర్ 01 :** తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు సోమవారం గాజుల రామారం చౌరస్తాలో స్థానిక ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ పూటకోక్కుల కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. అనంతరం ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, కార్యదర్శి బక్కని .పాండురంగం, తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు దొంతులు రమేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ...తన చావుతోనైనా ప్రత్యేక తెలంగాణ రావాలని తన ప్రాణాలను, కుటుంబాన్ని లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా ఆనాడు తెలంగాణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగంలో ఉండి కూడా తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ప్రాణాలు వదిలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినా ఘనత పోలీస్ కిష్టయ్యది అన్నారు. ఇలాంటి త్యాగధనుల జీవితాలకు కీర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆయన (వర్ధంతి, జయంతి )కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన ఆశయాలను కూడా నెరవేర్చలాన్నారు. ఈ కార్యక్రమంలో , బండారి శ్రీధర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, కంచిగారి రాజు ముదిరాజ్, వెంకటస్వామి , సత్తయ్య ,గాజులరామారం ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు జీతయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణ పద్మశాలి సంఘం పదవి ప్రమాణ స్వీకారోత్సవం




**నేటి సాక్షి ,చేర్యాల :** చేర్యాల పట్టణంలో పట్టణ పద్మశాలి సమాజం యొక్క నూతన అధ్యక్షులుగా కొక్కుల సురేందర్ కార్యదర్శిగా పాము బాల నర్సయ్య కోశాధికారిగా మలిపెద్ది వెంకటేశం లను సిద్దిపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షులుగా ఆడెపు వెంకయ్య గౌనె హరి తడకపల్లి చందు లను కార్యవర్గ సభ్యులు లను నియమించారు. నూతన అధ్యక్షులు కొక్కుల సురేందర్ మాట్లాడుతు ఎల్లవేళలా సమాజానికి అందుబాటులో ఉండి సమాజ సమస్యలను సకాలంలో పరిష్కరించి అభివృద్ధికి తోడ్పడుతారని తెలియజేశారు. జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి ఫోన్లో అభినందనలు తెలియజేస్తూ పద్మశాలి సమాజ అభివృద్ధికి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఎల్లవేళలా సమాజ శ్రేయస్సు కోసం తనవంతుగా కృషి చేస్తా నని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి గౌరవ ఆధ్యక్షులు బూర మల్లేశం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు చంద్రయ్య సిద్దిపేట పట్టణ పద్మశాలి అధ్యక్షులు కాముని రాజేశం చేర్యాల పట్టణ పద్మశాలి గౌరవ అధ్యక్షులు వీరబత్తిని సత్యనారాయణ పద్మశాలి కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలనే రాండమైజేషన్ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్**

**అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు రఘువరన్, మదన్మోహన్, రేవంత్**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ సోమవారం జనరల్ అబ్జర్వర్ రమేష్ తో కలిసి రెండవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు రఘువరన్, మదన్మోహన్, రేవంత్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి

**శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయస్వామికి ఘనంగా పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**నేటి సాక్షి నారాయణపేట డిసెంబర్ 1 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలో పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మక్తల్ పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి గారు. అనంతరం ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# స్వామివారికి సేవ చేయడం ఎంతో అదృష్టం

**భారతీయ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా,(బాపట్ల టౌన్) :**శ్రీ అయ్యప్ప స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని భారతీయ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం లో గత 41 రోజులుగా మాలదారులకు నిర్వహిస్తున్న చద్ది కార్యక్రమం ముగింపు సందర్భంగా శివాలయంలో ప్రత్యేక హెూమాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మాలదారులతో పూజలు చేశారు. చివరి రోజు చదివి ముగింపు సందర్భంగా స్వాములకు చద్ది వడ్డించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాలదారులకు చద్ది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా గత 21 సంవత్సరాలుగా తన వ్యక్తిగత నిధులతో ప్రతి సంవత్సరం మాలదారులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో చద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేలమంది స్వాములు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారని, రానున్న రోజులలో స్వామివారి కృపతో మరెన్నో మంచి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వెళ్తామన్నారు. చది కార్యక్రమాన్ని తాను నిర్వహిస్తున్నప్పటికీ శివాలయంలో దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలు విజయవంతం అవ్వడానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ పూజలలో దేవస్థానం చైర్మన్ బుర్ల రామసుబ్బారావు, గురుస్వామి కొటికం సుబ్బారావు, దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కబడ్డీ టీమ్‌కు అభినందనలు

**తెలిపిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే**



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 1 :** ఆసిఫాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్ విభాగం ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన బాలుర జట్టు, జిల్లా తరుపున ఆడటానికి సిద్ధమైంది.ఈ సందర్భంగా,జిల్లా జట్టు సభ్యులకు.ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి .యువ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ కమిటీ సభ్యులు ఆత్రం ధర్మారావు, ఆత్రం లింగారావు, టెకం చంద్రశేఖర్, సోమేశ్, పోర్కా దేవ్రా గారు పాల్గొన్నారు.

# దూలపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడును పరామర్శించిన..

**నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంత్‌రెడ్డి**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో దూలపల్లి మాజీ వార్డ్ మెంబెర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు. పి.నాగేశ్వర్ రావు గత కొని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారన విషయం తెలుసుకోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యనిచ్చిన నియోజకావర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమం లో కొమ్మేపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వెలుగు సంఘాలలో కక్ష్యసాధింపు

- **సమాచారం కొరకు ధరఖాస్తు చేశారని వెలుగు ఏపిఎం కక్ష్య**

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 1 :** చౌడేపల్లి మండలంలో డిఆర్డిఎ వెలుగు సంఘాలలో అక్రమాలు జరిగాయని, సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ధరఖాస్తు చేశామని,వెలుగు సంఘాలలో, రైతు ఉత్పత్తి దారుల సంఘాలలో గోల్ మాల్ జరిగాయని,సమాచార హక్కు చట్టం ద్వారా భహిర్గతం అయ్యాయని, వెలుగు ఏపిఎం తప్పుడు సమాచారం ఇచ్చారని, అప్పీలేట్ ధరఖాస్తు చేశామని, ధరఖాస్తు దారుల కుటుంబం పై కక్ష్యగట్టి, రాజకుయ నాయకులతో కుమ్మక్కై తప్పుడు కేసులకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే చౌడేపల్లి మండలం, చారాల గ్రామ పంచాయతీ లో శ్రీరామ మహిళా స్వయం సహాయక సంఘం 1997 లో ప్రారంభమై, అప్పటి నుండి సరైన లెక్కలు చూపకుండా ఉన్నారని,అలాగే అదే గ్రామ సమాఖ్యలో ఇంకా ఒక గ్రూపులో కూడా లెక్కలు తేడాలున్నా సదరు గ్రూపు పై ఎటువంటి పిర్యాదులు చేయకుండా ఒకే గ్రామ సమాఖ్య లో ఒక గ్రూపు పైన ఇలాంటి నిందలు మోపడం, అంతే కాకుండా గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, ఖోఖాధికారి ఐనటువంటి సభ్యుల ద్వారా జిల్లాకలెక్టర్ కు,డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కు తప్పుడు విచారణ రిపోర్టులు పంపడం ఇవన్నీ కక్ష్య చర్యలో భాగమే నని, ఐతే ఒకే గ్రామ సమాఖ్య లో రెండు గ్రూపులలో లెక్కలు అవకతవకలు ఉన్నప్పుడు ఒక గ్రూపు పైనే పిర్యాదు చేయడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటు అధికార పార్టీ కూటమి నాయకుల ఒత్తిడి,అటు షాడో సర్పంచుల ఒత్తిడితో ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఏపియం పై విజిలెన్స్ విచారణ చేయించాలని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఎవరైతే సంఘమిత్ర గ్రామసమాఖ్య లో ఉన్నారో సదరు సంఘమిత్ర జీత భత్యాలు ఎంత వస్తాయి,ఆవిడ ఆదాయ మార్గాలు ఏమిటో భహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే సదరు సఘమిత్ర ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయి.ఈ విషయం పైన ఏపిఎం కు ఎన్నిసార్లు పిర్యాదు చేసిననూ ఆయన పట్టించుకోవడం లేదు. కనుక చౌడేపల్లిలో గల సంఘమిత్రల అక్రమ సంపాదనలో ఏపిఎం భాగస్వామ్యం ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా సదరు ఏపిఎం రాజకీయ పార్టీ నాయకులకు తొత్తుగా ఉద్యోగభాద్యతలు నిర్వర్తిస్తున్నట్లు కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విషయం పైన సదరు ఏపిఎం ఫోన్ కాల్ డేటా గత ఏడాది నుండి బయటకు తీయడం వలన ఆయన చీకటి కోనం బయటపడుతుందని,ఆయన ఆదాయ మార్గాలు, అక్రమ ఆస్తులు భయట పడతాయని, ఒక ప్రభుత్వ ఉద్యోగి, భారతరాజ్యాంగం ఆర్టికల్ 15 ప్రకారం కుల, మత, ప్రాంత విభేదాలు లేకుండా పనిచేయాల్సి ఉండగా,ఇతను మాత్రం ఎవరో చెప్పినట్లు విధులు నిర్వహించడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకే గ్రామ సమాఖ్య లో రెండు గ్రూపులలో నగదు గోల్ మాల్ అయ్యినట్లు నిర్ధారణ ఐతే ఒక గ్రూపు పైనే చర్యలకు సిఫార్సు చేయడం, దాన్ని ఎటువంటి విచారణ లేకుండా అలాగే పంపడం ప్రాజెక్ట్ డైరెక్టర్ పై కూడా సెర్ప్ అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. అంతే కాకుండా గతంలో సమాచార హక్కు చట్టం ధరఖాస్తు చేశామని, ఏపిఎం కొందరు రౌడీలను సదరు శ్రీరామ మహిళా సంఘం మొదటి లీడర్ ఇంటి పైకి దాడికి కూడా ఉసిగొల్పాడనే వినికిడి కూడా ఉంది. కావున మొదటగా ఏపిఎం పై శాఖాపరమైన చర్యలు తీసుకొని, విచారణ చేయాల్సి ఉంది. అంతే కాకుండా ఫిబ్రవరి నెలలో రైతు ఉత్పత్తి దారుల పైన సమాచార హక్కు ధరఖాస్తు సమర్పించిన మరుసటి రోజు ఎపిఎం రైతు ఉత్పత్తి దారుల సంఘంలో నగదు జమచేయించడం జరిగినది. ఈ విషయం కూడా సమాచార హక్కు చట్టం ద్వారా బయటకు వచ్చింది. ఈవిధంగా సమాచారం అడిగారనే ఏఎపిఎం కక్ష్య సాధింపు చర్యలు చేపట్టడం జరిగుతుంది. కావున సంఘమిత్ర ఆదాయానికి మించి ఉన్న ఆస్తుల పైన, అలాగె ఏపిఎం ఆదాయానికి మించి గల ఆస్తుల పైన విచారణ చేసి,కక్ష్య సాధింపు చర్యలు చేస్తున్న ఏపిఎం ను విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటి వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేస్తూ, సదరు ఏపిఎం గతంలో సమాచారం కొరకు ధరఖాస్తు చేసినప్పుడే కొందరు రాజకీయ నాయకుల ద్వారా బెధిరింపులకు గురిచేయడం కూడా జరిగింది. సదరు ఏపిఎం నుండి తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాణి కూడా ఉందని ఉన్నతాధికారులకు పిర్యాదుచస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో ఆశయాలతో ముందుకు





- **అంబేద్కర్ అడుగుజాడల్లో ఆశయాలతో ముందుకు వెళ్తున్న వేల్పుల ఆనంద్ కుమార్ :- సామాజిక వేత్త డాక్టర్ నాగన్న..**

**నేటి సాక్షి 01 నందికొట్కూరు :** వేల్పుల ఆనంద్ కుమార్కు నేటి యువతీ, యువకులు ఆదర్శంగా తీసుకొని ఆశయం వైపు అడుగులు వేయాలని సామాజిక వేత్త డాక్టర్ నాగన్న అన్నారు. వెలుగోడు వాస్తవ్యులు ఐఆర్ఎస్ వేల్పు ఆనంద్ కుమార్ పదోన్నతి సందర్భంగా నందికొట్కూరులో ఆత్మీయ అభినందన సభను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లె, పాములపాడు, వెలుగోడు, జూపాడుబంగ్లా, నందికొట్కూరు పరిసర ప్రాంతాల గ్రామాల నుండి దాదాపుగా 100 కార్లతో కాన్వాయ్ తో బీసీ సంఘం నేత గట్టు శంకర్ గౌడ్, ఎల్లగౌడ్ వేల్పుల జయపాల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నందికొట్కూరులోని మార్కెట్ యార్డ్ నుండి బస్టాండ్ మీద మేళతాలలతో స్థానిక నంద్యాల టర్నింగ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆనంద్ కుమార్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి సిఎస్ఐ చర్చి దగ్గర ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు చేరుకున్నారు. అభినందన సభకు ప్రముఖులు, ఆత్మీయులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ నాగన్న ఆత్మీయ అభినందన సభలో ఏర్పాటు చేసిన జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేల్పుల ఆనంద్ కుమార్ చిన్ననాటి నుండి చదువులో చురుకుగా అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, అంబేద్కర్ ఆశయాలతో కూడిన వ్యక్తి ఈ వేల్పుల ఆనంద్ కుమార్ అని పొగిడారు అంతేకాకుండా ఎన్నో ఎన్నెన్నో ప్రజలకు కేవలం సేవ చేయాలి, అనే సేవా దృక్పథంతో ఆయన నందికొట్కూరు ప్రజలకు నిరంతరం సేవ చేయాలి అనే తపనతో కొన్ని ముఖ్య కార్యక్రమాలు చేపట్టి విజయాన్ని సొంతం చేసుకున్నారు.ఈ ఐ ఆర్ ఎస్ ప్రమోషన్ తో ఆయనకు ఇంకా ఉద్యోగ రీత్యా మరిన్ని బాధ్యతలు పెరగడం ఒక దళిత బిడ్డ ఇండియా రెవెన్యూ సర్వీసెస్ సెంట్రల్ జాబ్ రావడం అదృష్టంగా భావించాలి.ఇంత గొప్ప మహనీయుడిని కన్నా తల్లి తండ్రులకు కృతజ్ఞతలు,తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఇంకా ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకొని మన దేశప్రజలకు మన నందికొట్కూరు ప్రజలకు మంచి చేయాలని మనసారా ఆశిస్తున్నాను అని వేల్పుల ఆనంద్ కుమార్ పొగిడారు.ఉన్నత లక్ష్యం వైపు అడుగు వేసి ఉన్నత స్థానమైన ఐఆర్ఎస్ చేరుకున్నారన్నారు. భారత దేశంలో అత్యంత పదవులలో ఇది కీలకమైనది అన్నారు. ఎంతటి వారైనా సరే విద్య ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని వేల్పుల ఆనంద్ నిరూపించారని గుర్తు చేశారు. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహెూన్నతుల ఆదర్శాలను కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. పలువురు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాల వైపు అడుగులు వేయాలని సూచించారు. అనంతరం ఐఆర్ఎస్ వేల్పుల ఆనంద్ కుమార్.

**ర్యాలీ నిర్వహిస్తున్న ఆత్మీయులు, స్నేహితులు - జ్యోతిప్రజ్వలన చేస్తున్న వేల్పుల దంపతులు**

బంధువులు ఆత్మీయులు స్నేహితులు అంబేద్కర్ పూలేవాదులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్వామిదాస్, డక్కా.శ్రీకాంత్ గట్టు శంకర్,రవికుమార్, పీడీ నాగేంద్ర, కలబండి అంకన్న, డాక్టర్ వెంకటేష్, ఆర్ఎస్ గోపాల్, సుధాకర్, వినోద్ కుమార్, నల్లమల అబ్రహాం, ఓబన్న గౌడ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన స్నేహితులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

# గత పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

- **ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది .**
- **కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వమని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని.**
- **ప్రతీ నెల 1వ తేదీ క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం.**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని... కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కోసం ప్రపంచ దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు ఏర్పరుచుకుని ఆర్థిక రాబడిని రాబట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మన అధినాయకులు గాడిలో పెడుతున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ప్రభుత్వం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి డిసెంబర్ 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని గారి చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని బుచ్చినాయుడుపల్లి పంచాయతీ హరిజనవాడలో అధికారులు, స్థానిక కూటమి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గారే స్వయంగా లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పింఛను పంపిణీ చేసి.... కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరి మండలంలో డిసెంబర్ నెలలో 15 నూతన పింఛన్లు మంజూరు చేసిందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో 100% పింఛను పంపిణీ పూర్తి చేయడానికి అధికారులు సహకరించాలని కోరారు. ప్రజల కష్టాలు, సమస్యలు తెలిసినవారు కాబట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
2 డిసెంబర్ 2025


# ఇస్కాల గ్రామంలో "ఎన్టీఆర్- భరోసా పింఛన్ల పంపిణీ

- పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వడం ముందు ఉండేది మన కూటమి ప్రభుత్వం:- ఎమ్మెల్యే గిత్త.జయసూర్య.



**నేటి సాక్షి 01 పాములపాడు :** పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో "ఎన్టీఆర్- భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని, లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య నాయకులు, అధికారులతో కలిసి పెన్షన్ నగదును పంపిణీ చేయడం జరిగింది అనంతరం: ఇస్కాల గ్రామ ప్రజలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ రాని వాళ్ళు, పింఛన్లు ఇప్పించాలని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య దృష్టికి తీసుకురావడం జరిగింది.ఎమ్మెల్యే గిత్త.జయసూర్య స్పందిస్తూ, ఎంపీడీవో కి, వీరందరూ అప్లికేషన్లు ఆన్లైన్ చేయ వలసిందిగా ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్, ఎస్సై కే.సురేష్ బాబు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల. నాగరాజు, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడు, వేంపెంట సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, ఈఓఆర్డి సులోచన, పంచాయతీ కార్యదర్శి పి.నాగ శేషులు, టిడిపి నాయకులు హరినాధ రెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వరరావు, భూమా.రాములమ్మ, ఏర్వ. నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, రుద్రవరం షేక్.కరీం భాష, సురేష్, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఎయిడ్స్ వ్యాధి అవగాహన కార్యక్రమాలతో నిర్మూలించడం సాధ్యం




- హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన
- అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా అధికారులు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలించడం సాధ్యమవుతుందని విద్యార్థి దశ నుండే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపించకూడదని బాపట్ల జిల్లా రెవిన్యూ ఆఫీసర్ గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ బాపట్ల జిల్లా వైద్యారోగ్య శాఖ, బాపట్ల జిల్లా లెప్రసీ, టి బి, మరియు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిశ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో ముందుగా నర్సింగ్ కళాశాల అగ్రికల్చరల్ కాలేజీ విద్యార్థినిలతో ఆశా ఆశా వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ స్వచ్ఛంద సంస్థల మహిళలతో నగరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి అవగాహన ర్యాలీని ముందుగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కే విజయమ్మ ప్రారంభించినారు.ఈ ర్యాలీ బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ వరకు చేరుకుని అక్కడ మానవహారం ఏర్పాటు చేసి తదనంతరం స్థానిక అంబేద్కర్ భవనంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయమ్మ మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులు కొరకు ప్రభుత్వ వైద్యశాలలో వారికి అందిస్తున్నటువంటి ఐసీటీసీ, ఏఆర్టి సేవలు గురించి క్షేత్రస్థాయి వరకు ప్రతి హెచ్ఐవి బాధితులకు తెలియజేయాలని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడుకున్నట్లయితే వారు ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందని, హెచ్ఐవి భాధిత కుటుంబాలకు, ప్రతి ప్రభుత్వ పథకం చేరువ అయ్యే విధంగా చూడాలని, హెచ్ఐవి భాధిత గర్భిణీ స్త్రీలు, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు రక్త పరీక్షలు చేయించుకుంటూ, పుట్టబోయే బిడ్డకు వ్యాధి సోకకుండా ఉండే విధంగా వైద్యులు సూచనలు సలహాలు తీసుకుంటూ ఉంటూ ఉంటే హెచ్ఐవి పుట్టే బిడ్డకు సోకకుండా ఉంటుందని, పేర్కొన్నారు.బాపట్ల జిల్లా లెప్రసీ టి. బి మరియు ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ వి సోమల నాయక్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో ఎయిడ్స్ బాధితుల సంఖ్యలో రెండో స్థానంలో ఉందని అదేవిధంగా రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉందని ఇది చాలా బాధాకరమైన విషయం అని దీని సమూలంగా నిర్మూలించాలంటే యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సురక్షితమైన లైంగిక అలవాట్లు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన చట్టం 2017 పైన అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి ఎయిడ్స్ జాతీయ టోల్ ఫ్రీ 1097 ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్య రంగంలో స్వచ్ఛంద సంస్థ రంగంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు విశేష కృషి కనబరిచిన వైద్య అధికారులకు, ఐ సి టి సి, ఏ ఆర్ టి, కౌన్సిలర్లకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రం మెమంటోలను అధికారుల చే అందజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ రత్న మన్మోహన్,క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ దిశ ఎం చైతన్యకుమార్, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ దిశా పి కిరణ్ కుమార్, వైద్య అధికారులు డాక్టర్ మనోజ్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బాల సుధా బాపట్ల ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ జిల్లా సైన్స్ ఆఫీసర్ సాదిక్, ఐ సి టి సి ఏ.ఆర్. టి డి.ఎస్.ఆర్.సి, బ్లడ్ బ్యాంక్ టీ. బి సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటీర్లు సిబ్బంది బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ సిరి హెల్ప్ మహిళా మండలి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హెల్ప్ పి డి బివి సాగర్ ప్రోగ్రాం మేనేజర్లు సిబ్బంది పి ఎస్ కే నర్సింగ్ కాలేజీ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ప్రభుత్వ జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులుపాల్గొన్నారు.

# సంక్షేమ పింఛన్ల అమలులో దేశంలోనే ఏపీ తొలి స్థానం

- కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పెన్షన్లకు రూ.34 వేల కోట్లు ఖర్చు
- గత ప్రభుత్వంలో ఒక్క స్పౌజ్ పెన్షన్ కూడా ఇవ్వలేదు
- కూటమి ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను రాయితీతో అందిస్తోంది
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా(అద్దంకి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని సంక్షేమ ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేందుకే రూ. 34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం, మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలోని ఏలేశ్వరపాలెంలో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి సంక్షేమ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ప్రభుత్వ పథకాలు అన్నీ అందుతున్నాయా, సచివాలయ సిబ్బంది సరిగా ఇస్తున్నారా అంటూ ప్రజల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు లక్ష ఎనిమిది వేల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసినట్లు వివరించారు. సంక్షేమ పథకాల అమలుకు కేరాఫ్ గా సీఎం చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సుమారు 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఒక రైతుకు సబ్సిడీపై ట్రాక్టర్ ను ఈ సందర్భంగా అందజేశారు. అన్నదాతకు ఉపయుక్తంగా ఉండాలని 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అయితే 100 శాతం సబ్సిడీతో కొన్ని వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసి కూడా రైతులకు డబ్బులు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపితే., కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధాన్యం కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన వెల్లడించారు.

## ప్రభుత్వ విద్యాలయాల్లో మరింత మెరుగైన విద్య

అద్దంకి మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 162 మంది విద్యార్థులకు సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి సైకిళ్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు సైకిళ్లను అందించడంలో ఆర్థిక సహాయం చేసిన NREDCAP, ASSIST సంస్థలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ASSIST సేవా సంస్థ అద్దంకి నియోజకవర్గం వ్యాప్తంగా సైకిళ్ల పంపిణీకి ముందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ సందర్భంగా విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి ముచ్చటించారు. ప్రైవేటు విద్యకు ధీటుగా, డిఎస్సీ ద్వారా 16,300 మంది వెల్ క్వాలిఫైడ్ ఉపాధ్యాయలను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరూ కష్ట పడి చదవాలన్నారు. ఉద్యోగాల కోసం పోటీతత్వం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు అందరూ 500 పైగా మార్కులు తెచ్చుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలలకు రావడం కోసమే, అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 5,300 మందికి పైగా ఉచితంగా సైకిళ్లను అందించామని మంత్రి తెలిపారు.

## మరింత నాణ్యంగా మధ్యాహ్న భోజనం...

విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని మరింత నాణ్యంగా అందిస్తామని మంత్రి గొట్టపాటి స్పష్టం చేశారు. మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి తనిఖీ చేశారు. ఆహార నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం మరింత నాణ్యంగా ఉండాలని మధ్యాహ్న భోజన పథక నిర్వహకులకు స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందన్నారు. భోజన నాణ్యతను విద్యార్థుల తల్లిదండ్రులూ పరిశీలించాలని వారికి సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో కూటమి నేతలతో పాటు, సైకిళ్ల పంపిణీలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ మండలంలో పెద్ద పులి సంచారం

**అటవీశాఖ అప్రమత్తం, గ్రామంలోడప్పు చాటింపు.. ప్రజల్లో ఆందోళన**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 01 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల పరిధిలో పెద్ద పులి సంచరిస్తుందనే విషయాన్ని అటవీ శాఖ అధికారులు ధృవీకరించారు. ఇటీవల కృష్ణపల్లి గ్రామానికి సమీప అటవీ ప్రాంతంలో పులి అడుగుల జాడలు, చలనం స్పష్టంగా కనిపించడంతో అధికారులు వెంటనే గ్రామస్తులకు హెచ్చరికలు జారీ చేశారు.అప్రమత్తత చర్యల భాగంగా కృష్ణపల్లి గ్రామంలో డప్పు చాటింపు ద్వారా ప్రజలకు సమాచారం అందించారు. పులి సంచారం ఉన్న నేపథ్యంలో అడవిలోకి ఒంటరిగా వెళ్లకుండా ఉండాలని, రాత్రి వేళల్లో బయటకు రావడం తగ్గించాలని అధికారులు సూచించారు. పశువులను కూడా అడవి అంచుల వద్ద మేపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అటవీశాఖ ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించి పులి కదలికలపై నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పోలీసులు, అటవీ సిబ్బంది సంయుక్తంగా పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# గిరి ప్రదక్షణ చేసిన మానస దేవి ఆలయ కమిటీ చైర్మన్

**ఏలేటి చంద్రారెడ్డి**



**నేటి సాక్షి గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్ ):** మండలంలోని మైలారం గ్రామంలో సుప్రసిద్ధ స్వయంభు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ గిరి ప్రదక్షణ ను శ్రీ మానస దేవి ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి కమిటీ సభ్యులతో కలిసి కలిసి గిరిప్రదక్షిణ చేశారు శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మానస దేవి ఆలయ కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న ద్వాదశి జ్యోతిర్లింగాల ఏర్పాటు పనులను విజయ మసాలా డ్రై ఫ్రూట్స్ ఆలయ కమిటీ సభ్యులకు నిర్వహకుడు రాజేష్ ఆలయ కమిటీ సభ్య లకు వివరించారు ఈ కార్యక్రమంలో నూకల తిరుపతి జక్కనపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# జి పి ఫ్ ఫైనల్ పేమెంట్స్ కు వడ్డీ కలపండి

**జడ్పీ సీఈఓ కు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ వినతి**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా పరిషత్ పరిధిలో పనిచేయుచు ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ 2023బి2024, 2024బి2025 ఆర్థిక సంవత్సరం వడ్డీ కలిపి ఫైనల్ పేమెంట్ చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డి కి మరియు ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నరేష్ కి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.దాదాపు జిల్లాలో 30 మంది ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ ఫైలు పెండింగ్ లో ఉన్నాయి వాటిని వెంటనే పరిష్కరించగలరని వారు కోరారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## బీఆర్‌ఎస్‌తోనే ప్రయాణం కొనసాగుతుంది

**మూలరాంపూర్ సర్పంచ్ లాస్య రాజశేఖర్ నిర్ణయం**



**నేటి సాక్షి - ఇబ్రహీంపట్నం ( రాధారపు నర్సయ్య ) :** ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కానుగంటి లాస్య రాజశేఖర్ ఏకగ్రీవంగా గెలిచి, గ్రామ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్నారు. తాజాగా ఈ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అతనిపై ఒత్తిడి తెచ్చి, పార్టీలో చేరమని భయపెట్టినా, లాస్య రాజశేఖర్ ధైర్యంగా తిరస్కరించి ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల వద్దకు చేరుకుని తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

**ఎమ్మెల్యే సంజయన్నతోనే నా ప్రయాణం**

బీఆర్‌ఎస్ పార్టీతోనే..సంజయ్‌అన్న వెంటే నా ప్రయాణం కొనసాగుతుందని స్పష్టం చేసిన ఆయన, రోజంతా ఎమ్మెల్యే దగ్గరే గడిపారు. ఈ సంఘటన తెలంగాణలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీల మధ్య జరుగుతున్న రాజకీయ ఆటలకు ఒక ఉదాహరణగా మారింది.

**కాంగ్రెస్ ఒత్తిడికి బదులు బీఆర్‌ఎస్‌తో ఉండాలని నిర్ణయం**

ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత వెంటనే కాంగ్రెస్ నాయకులు లాస్య రాజశేఖర్ ఇంటికి చేరి 'నువ్వు కాంగ్రెస్ నాయకుడివ'ని చెప్పించుకోవడానికి హడావుడిగా ఒత్తిడి చేశారు. అయితే, ఈ చిల్లర రాజకీయాలకు బదులుగా లాస్య రాజశేఖర్ ఎమ్మెల్యే డా. సంజయ్‌కు వివరాలు చెప్పి, బీఆర్‌ఎస్‌తోనే ముందుకు సాగాలని తీర్మానించారు. ఎమ్మెల్యే సంజయ్ ఆయనను అభినందించి..'ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు, ప్రజల మన్నత్వాన్ని సంపాదించుకో' అంటూ ఆశీర్వదించారు. ఈ ఘటన సందర్భంగా లాస్య రాజశేఖర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు హుందా రాజకీయాలు చేయాలి.. బీఆర్‌ఎస్ నాయకుడిని మా నాయకుడని చెప్పుకోవడం కాదు, ప్రజల మధ్య ఉండి నిజమైన నాయకులను తయారు చేసుకోవాలని విమర్శించారు.

**బీఆర్‌ఎస్ బలపడుతోంది**

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పలు చోట్ల బలోపేతం చెందుతోంది. కోరుట్ల నియోజకవర్గంలోనే మూలరాంపూర్ వంటి గ్రామాల్లో ఏకగ్రీవ గెలుపులు పొందుతూ, విపక్ష స్థితిలో ఉన్నా పార్టీ పట్ల ప్రజల విశ్వాసం మారడం లేదని నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల సీజన్‌లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య డిఫెక్టర్ల ఆటలు, ఒత్తిడి రాజకీయాలు పెరిగిన నేపథ్యంలో, లాస్య రాజశేఖర్ వంటి నాయకుల నిర్ణయాలు పార్టీలకు ఊరట ఇస్తున్నాయి. ఈ సంఘటన బీఆర్‌ఎస్‌కు కొత్త ఉత్సాహాన్ని కలిగించడంతో, ఎమ్మెల్యే సంజయ్ గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, స్థానికులతో మాట్లాడి మద్దతు సేకరించారు.!

## చిన్నారిపై జరిగిన ఘటనపై కలకలం

**జీడిమెట్ల పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటనపై కలకలం**
**- వెంటనే స్పందించిన బాలల హక్కుల కమిషన్**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, చందన వెంటనే స్పందించి ప్రాథమిక విచారణ చేపట్టారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అధికారులు సంఘటన అనంతరం కమిషన్ సభ్యులు హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందంటూ హామీ ఇచ్చారు.ప్రైమరీ స్కూల్ పరిశీలనలో షాకింగ్ అంశాలు తరువాత వారు పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అక్కడ పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి: పాఠశాలలో సీసీ కెమెరాలు లేవు చిన్ని పిల్లలకు అవసరమైన సురక్షిత వాష్‌రూమ్ సదుపాయాలు దాదాపు లేవు చిన్నారులను సంరక్షించడానికి కావాల్సిన సిబ్బంది సరిపడా లేకపోవడం ఉన్న ఆయమ్మల పర్యవేక్షణ కూడా సరిగా లేకపోవడం ప్రైమరీ స్థాయి పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఏ భద్రతా వ్యవస్థలు లేకపోవడంఈ పరిస్థితులను గమనించిన సరిత, చందన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్ హెచ్ ఓతో చర్చ యాజమాన్యం, ఆయమ్మపై కఠిన చర్యలు తరువాత కమిషన్ సభ్యులు జీడిమెట్ల ఎస్ హెచ్ ఓ తో సమావేశమై ఘటనపై చర్చించారు. ఘటనకు కారణమైన ఆయమ్మపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, చిన్నారులను రక్షించడంలో విఫలమైందని గుర్తించి, వారిపై కూడా కఠిన చర్యలు తప్పదని స్పష్టం చేశారు.

**సరిత హెచ్చరిస్తూ:** "ప్రైవేట్ ప్రైమరీ స్కూల్స్ చిన్న పిల్లల భద్రతపై నిర్లక్ష్యం చూపడం పరిపాటిగా మారింది. కానీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. పిల్లల భద్రత మా మొదటి ప్రాధాన్యం" అని అన్నారు.అధికారుల హాజరు సమగ్ర విచారణ మొదలు ఈ పరిశీలనలో డిఈఓ, డీసీపీయూ, సి డబ్ల్యూ సి సభ్యులు, ఎం ఈ ఓ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. స్కూల్ నిర్వహణ, సిబ్బంది బాధ్యతలు, భద్రతా ప్రమాణాలు, చిన్నారుల రక్షణ చర్యలపై వివరాలు సేకరించారు.స్థానికులు, తల్లిదండ్రులు కమిషన్ వేగవంతమైన స్పందనను అభినందిస్తూ, ఇలాంటి ఘటనలు తిరగరాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రేషన్ షాపులో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

- సంక్షేమంలో ఏపీ నెంబర్ వన్
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి
- సైడ్ డ్రైన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి
- నియోజకవర్గంలో ఈ నెలలో 80 నూతన పెన్షన్లు



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా,(పర్చూరు) :** దేశంలోనే సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుందని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం పారదర్శకంగా, ఎవరికీ ఇబ్బంది లేకుండా అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం యద్దనపుడి మండలంలోని సురవరపుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పాల్గొన్నారు. తొలుత గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే ఏలూరికి స్థానిక ప్రజలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వయంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి సమయానికి చేరేలా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో కొత్తగా 80 మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సంక్షేమమే ఈ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తామన్నారు.రేషన్ దుకాణంలో ఆకస్మిక తనిఖీ సురవరపుపల్లి రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే ఏలూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ సరుకుల నిల్వ, పంపిణీ రిజిస్టర్, బయోమెట్రిక్ వ్యవస్థను పరిశీలించారు. ప్రజలకు సరుకులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందిం చాలన్నారు. అనంతరం గ్రామంలో నూతన నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, పాక్షికంగా నిల్వ ఉన్న నీరు, శుభ్రత సమస్యలపై స్థానిక అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. గ్రామ అభివృద్ధి పనులలో నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

## చిన్నారి హత్య కేసు చేధించి...నిందితుల అరెస్ట్



**నేటి సాక్షి దమ్మ శ్రీధర్ (మంచిర్యాల) డిసెంబర్ 01 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి బాలిక మిస్సింగ్, హత్య కేసు ఛేదించడం లో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల ఏసీపీ ఆర్ . ప్రకాష్ గారి ఆధ్వర్యం లో నాలుగు బృందాలు సీఐ లక్షెట్టిపేట రమణమూర్తి గారు , ఎస్ ఐ దండేపల్లి తాహేశీనుద్దీన్,లక్షెట్టిపేట సురేష్, ఎస్ ఐ జన్నారం అనూష ఆధ్వర్యంలో టీమ్ దర్యాప్తు లో భాగంగా తేదీ:27-11-2025 న ప్రొద్దున బాధితురాలి శవం కొక్కెర మల్లయ్య బావిలో తేలిందని తెలియగా శనిగారపు బాపు మరియు ఉపారపు సతీష్ ఫోన్ మాట్లాడుకొని కలిసి దూరంగా ఎక్కడికైనా పారిపోదామని వాళ్ళు ఇద్దరు ద్వారకా గ్రామ శివారులో కలుసుకొని వారి యొక్క మోటార్ సైకిళ్ళ పై మాదాపూర్ నుండి మ్యాదరిపేట వైపు వచ్చేటప్పుడు ఈరోజు అనగా తేదీ 01/12/2025 రోజున మాదాపూర్ లోని శ్రీ సిద్ది వినాయక హనుమాన్ టెంపుల్ మాదాపూర్ రోడ్డు వద్ద పోలీస్ వారు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేయడం జరిగింది. నిందితుల వద్ద నుండి యొక్క 2 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్ళు, బట్టలు, 2-ఖాళీ క్వార్టర్ మద్యం సీసాలు, హుల్కీ ఫుల్కీ చిప్స్ పాకెట్ మరియు బాధితురాలి 2 గాజులు, ఒక పట్టాగొలుసు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు**

శనిగారపు బాపు , S/O పోశమ్ , వయస్సు 52 సం//లు, కులం : SC- మాదిగ , గ్రామం: నంబాల , దండేపల్లి మండలం, మంచిర్యాల జిల్లా. ఉపారపు సతీష్ ఏ సత్తయ్య s /o మొండి, 40 సం 'లు కులం : SC - మాదిగ, గ్రామం: నంబాల , దండేపల్లి మండలం. మంచిర్యాల జిల్లా.

**వివరాల్లోకి వెళితే...**

ముద్దాయిలు ఇద్దరు నంబాల గ్రామ SC కాలనీ కి చెందిన వారు. బ్యాండ్ పని చేసుకుంటూ జీవిస్తారు. శనిగారపు బాపు కి 20 సం ల క్రితం పెళ్లి జరిగినది. సుమారు 06 సం ల క్రితం అతని బార్య చనిపోయింది. తన కూతురు కొడుకు కూడా అతన్ని వధిలేశారు. ఉపారపు సతీష్ అనునతనికి కూడా గత 5 సం సం ల క్రితం పెండ్లి జరిగి, పెండ్లి అయిన 2 సంసం. ల తర్వాత అతనికి తన బార్యతో విడాకులు అయినది. తేదీ: 24/11/2025 రోజున శనిగారపు బాపు, ఉప్పారపు సతీష్ ఇద్దరు కలిసి బయట చింత చెట్టు కింద ఆడుకుంటున్న బాదితురాలిని నోరు మూసి ఎత్తుకొని దగ్గర లో పత్తి చేనులో క్రింద పండబెట్టి ఒకరి తర్వాత ఒకరు బాధితురాలిని బలవంతగా అనుభవించినారు. బాధితురాలితో బలవంతగా కామ కోరిక తీర్చుకున్న తర్వాత బాధితురాలిని బయటకు వస్తే ఎవరకైనా చెప్పుతదనే భయంతో ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో ఆమె గొంతు దగ్గర గట్టిగా నొక్కి, తర్వాత ప్రక్కనే ఉన్న కొక్కెర మల్లయ్య వాళ్ళ యొక్క వ్యవసాయ బావిలో పడేసినారు.ఈ కేసు ఛేదించడం లో కృషి చేసిన మంచిర్యాల ఏసీపీ ఆర్ . ప్రకాష్ గారి ఆధ్వర్యం లో నాలుగు బృందాలు సీఐ లక్షెట్టిపేట రమణమూర్తి గారు , ఎస్ ఐ దండేపల్లి తాహేశీనుద్దీన్,లక్షెట్టిపేట సురేష్, ఎస్ ఐ జన్నారం అనూష , హెడ్ కానిస్టేబుళ్లు గౌస్, గంగ నాయక్, వసంత్, జహీర్, ఆనంద్ మరియు కానిస్టేబుళు లను డీసీపీ గారు అభినందించారు.

## పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిక : ఆలేటి బిందు

- కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి సిపిఎం లో భారీగా చేరికలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మండలంలోని ఆలగడప గ్రామంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్ కు చెందిన కార్యకర్తలు, నాయకులు సోమవారం రాత్రి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, పేదల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం పార్టీకి పేద ప్రజలు అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాజులేని పోరాటాలు నిర్వహిస్తుందని, ఏనాడు పదవుల కోసం ఆశించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. పేద ప్రజలు సిపిఎం పార్టీకి అండగా నిలిచి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ సిద్ధాంతాలను యువత మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజా మానవాళికి ఎర్రజెండనే ప్రత్యామ్యామని యువకులు చైతన్యవంతులై సిపిఎం పార్టీని బలపరచాలని కోరారు. సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరా... ఆలేటి బిందు : పేద ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ సిద్ధాంతాలను నచ్చి తనతోపాటు తన కుటుంబం బంధువులు గ్రామంలోని యువకులు మహిళలు భారీగా పైగా సిపిఎం పార్టీలో చేరినట్లు బీటెక్ చదివిన విద్యార్థి ఆలేటి బిందు తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరకు సిపిఎం పార్టీ చేస్తున్న ఉద్యమాలు ఎంతో గొప్పవి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం పేద ప్రజలపై ఉందని చెప్పారు. ఆలగడప గ్రామ సర్పంచ్గా తాను బరిలో నిలుస్తున్నానని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఆమె తో పాటు పూసపాటి నాగేందర్, పెద్ద పంగ మహేష్, మంద మహేష్, కొత్తపల్లి ఎల్లయ్య, కొత్తపల్లి శ్రీను, తోకల కోటయ్య, యార సుందరి, ఇంద్రపల్లి మధు, మీసాల వినోద్, యారం నాగరాజు మరి కొంతమంది చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టిం రామచంద్రయ్య, పట్టేటి వెంకటయ్య, భాషబోయిన పాపయ్య, పి వెంకటయ్య, గండెల శ్రీను, నాగేందర్, రామదాసు, వెంకటనారాయణ, సైదాచారి, ఇంద్రపల్లి సీమోను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి పర్యటనలో ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆహ్వానించారు ముందుగా పార్టీ కార్యాలయం లో మంత్రికి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా ఆహ్వానించారు అనంతరం మంత్రి కార్యాల యాన్ని సందర్శిం చారు పార్టీ కార్యాలయానికి వచ్చిన నాయకు లను, కార్యకర్తలను పేరుపేరునా ప్రతిఒక్కరిని మంత్రి కి ఎమ్మెల్యే పరిచయం చేస్తూ పార్టీ బలోపేతానికి వారి కృషిని మంత్రి దృష్టికి తెచ్చారు అనంతరం చంద్రగిరి నియోజ కవర్గంలోని రెవెన్యూ సమస్యల పై మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు ఎమ్మెల్యే వినతికి మంత్రి సానుకూలంగా స్పందించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఘనంగా గాదె వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం) :**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా బాపట్ల నియోజకవర్గ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న నాయకుడు గాదె వెంకటరెడ్డి అని అన్నారు. బాపట్ల జిల్లా పిట్టలవాని పాళెం మండలం నందు మాజీ మంత్రి , మాజీ శాసనసభ్యులు గాదె వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గాదే మధుసూదన్ రెడ్డి పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పివి పాలెం గ్రామంలో గల చౌరస్తానందు భారీ కేక్ ను కట్ చేసి మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు ను తెలియజేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గాదే వెంకటరెడ్డి కుమారుడు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జి గాదే మధు-సూదన్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా మండలంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గాదె వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేకులు కట్ చేసి గాదే యువసేన సభ్యులకు, అభిమానులకు, నియోజకవర్గ ప్రజలందరికీ గాదె మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గాదే వెంకటరెడ్డి తనయుడు మాట్లాడుతూ, బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగు పెట్టించడమే కాకుండా, పూరి గుడిసెలలో నివాసం ఉండే అవార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత భవనాలు నిర్మించిన ఘనత మాజీ మంత్రి గాదే వెంకటరెడ్డికి చెల్లుతుందన్నారు. అలాగే పట్టణ ప్రణాళిక తనదైన శైలిలో సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తూనే భవిష్యత్తు ప్రణాళిక బద్ధంగా రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులను నిర్మించి భావి పౌరులకు సుస్థిర అభివృద్ధి సంక్షేమాన్ని అందించిన మహనీయుడని ఆయన కుమారుడు కాదే మధుసూదన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలుగు భాష పై మాజీ ఎమ్మెల్యే గాదే వెంకటరెడ్డి కు ఉన్న మక్కువతో తెలుగు భాషా ప్రావీణ్యాన్ని ప్రపంచ దేశాలకు సాటి క్రమంలో ప్రథమాంధ్ర మహాసభలు నిర్వహించి భాష ప్రయుక్త రాష్ట్రాలు ఉమ్మడి తెలుగు రాష్ట్రం వైపు చూసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం గర్వనీయం. బాపట్ల నియోజకవర్గంలో ఆయనకున్న అనుబంధాన్ని ఇలా గుర్తించుకోవడం పూర్వజన్మ సుకృతమేనని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి, పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జి గాదే మధు సూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాదే యువ సేన అధ్యక్షుడు దేగల రవి రెడ్డి , వందలాదిమంది యువతీ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు....

# సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుందాం..



- **టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంఈ కార్యక్రమానికి స్థానిక**
- **నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...**

**నేటి సాక్షి.( భూమయ్య ):మెదక్ జిల్లా.కొల్చారం :** మండల కేంద్రమైన కొల్చారంలోని బాబా ఫంక్షన్ హాల్ లో సోమవారం మండల శాఖ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎన్నికలలో పార్టీ మద్దతుతో పోటీ చేయబోయే నాయకులు, వారిని బలపరచడానికి వచ్చిన కార్యకర్తలు చేసిన జై తెలంగాణ నినాదంతో ఫంక్షన్ హాల్ ప్రాంగణమంతా హోరెత్తింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ లోపాలను ఎత్తిచూపుతూ బి ఆర్ ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, సమిష్టి కృషితో పార్టీ మద్దతు దారులను గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ లోపాలను ఎత్తిచూపారు. పోటీదారులు అంతర్గత కలహాలు లేకుండా ఐక్యమత్యంతో ముందుకు సాగాలన్నారు. స్థానిక ఎన్నికలే రేపటి రాష్ట్ర ప్రభుత్వ గెలుపుకు నాంది అని, ఈ ఎన్నికలలో గెలుపు సాధించి రాబోయే శాసనసభ ఎన్నికలకు మార్గం సుగమం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, కొల్చారం మండల య- ువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, రవితేజ రెడ్డి, బాగా రెడ్డి , చిట్యాల యాదయ్య , ఆరే రవీందర్, వరిగుంతం సొసైటీ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఇతర సీనియర్ నాయకులు, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి









**నేటి సాక్షి నారాయణపేట డిసెంబర్ 1 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం : ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి కి, మంత్రులు శ్రీ. దామోదర రాజనర్సింహ , శ్రీ. కోమటిరెడ్డి వెంకటరెడ్డి , శ్రీ. జూపల్లి కృష్ణారావు కి... స్థానిక ఎమ్మెల్యే, మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి తో కలసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన టీపీసీసీ అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్, ఎమ్మెల్యేలు శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి , శ్రీ. మేఘా రెడ్డి , శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ. జిల్లెల చిన్నారెడ్డి, స్పోర్ట్స్ ఛైర్మన్ శ్రీ.శివసేనారెడ్డి, గద్వాల మాజీ జెడ్పీ చైర్ పర్సన్, సరిత తిరుపతయ్య తదితరులు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా గారు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ గౌడ్ , అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ గారు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీను మక్తల్ నియోజకవర్గ మాజీ యువజన కాంగ్రెస్ నాయకులు తులసి రాజు యాదవ్ గారు, వివిధ విభాగాల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, పెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్లలో అయ్యప్ప అష్టాదశ కలశ మహా పడిపూజ



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలో అయ్యప్ప అష్టాదశ కలశ మహా పడిపూజ అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం గుండేటి రమేష్ స్వామి 18వ సంవత్సరం అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించగా, గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల వైదిక పర్యవేక్షణలో, బ్రాహ్మన్నగారి శంకర్ శర్మ, గట్ల ఆనంద్ గురుస్వాముల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటల నుంచే నలుదిశలా అయ్యప్ప భక్తులు మాలలు ధరించి, ఇరుముడి కట్టుకుని తరలివచ్చి పండుగ వాతావరణం సృష్టించారు.

### 18 కలశాలతో మహా పడిపూజ - ఫల, పంచామృతాభిషేకాల మహోత్సవం

ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి, 18 కలశాలతో మహా పడిపూజ నిర్వహించారు. పండ్లు, పాలు, పెరుగు, తేనె, గంగాజలం, చందనం, కుంకుమపువ్వు సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం, ఫలరసాభిషేకం చేసి, మంగళ హారతులు సమర్పించారు. అనంతరం అయ్యప్ప మెట్ల పూజ, ధర్మదండం స్వీకరణ కార్యక్రమం జరిగింది. రమేష్ స్వామి 18వ దీక్ష పూర్తయిన సందర్భంగా గురుస్వాములు ఆశీర్వచనం అందించి, శిరస్సుపై చేతులు ఉంచి ఆశీస్సులు అందించారు.భక్తులు 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ భజనలు, హరివిల్లు పాటలు, డోలు-తపేల మోతలతో పరిసర ప్రాంతమంతా భక్తిశ్రవణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో చిద్రాల నారాయణ, సాయిరాం గోపాల్, మరిపెల్లి రవిగౌడ్, తోటరాజు, గుండేటి ప్రసాద్, మచ్చ రాము, గుండేటి మహాదేవ్, బొమ్మె శ్రీనివాస్, రాజారం స్వామి, గంగాధర్ గురుస్వామి తదితరులతో పాటు వందలాది మంది అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వేలాది మంది భక్తులకు మహా ప్రసాదం పంచిపెట్టారు.

# జ్యువెలరీ షాపులో..ఇదో టైపు చోరీ.!

### బుర్కా ధరించిన మహిళతో పాటు వచ్చిన వ్యక్తి చోరీ

### జగిత్యాలలో రింగ్ మార్పిడి దొంగతనం



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**జగిత్యాల జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ సమీపంలో ఉన్న ప్రముఖ బంగారు ఆభరణాల దుకాణంలో ఒక అసాధారణ రింగ్ మార్పిడి దొంగతనం జరిగింది. పూర్తిగా బుర్కా ధరించిన ఓ మహిళతో పాటు ఓ పురుషుడు కస్టమర్లుగా వచ్చి, ఖరీదైన బంగారు ఉంగరాలు చూపించమని అడిగారు. సేల్స్‌మెన్ అతి జాగ్రత్తగా రూ.లక్షల విలువ చేసే రెండు మూడు ఉంగరాలు ట్రేలో పెట్టి చూపించగా, ఆ మహిళ ఒక ఉంగరాన్ని చేతిలోకి తీసుకుని పరిశీలిస్తున్నట్లు నటించింది.

### చాకచక్యంగా డూప్లికేట్ పెట్టి, అసలు ఉంగరం జేబులో పడేశారు

కొద్ది నిమిషాల పాటు వ్యవధిలోనే మహిళ చేతిలో ఉన్న అసలైన బంగారు ఉంగరం స్థానే ఇంతకుముందు సిద్ధంగా తెచ్చుకున్న డూప్లికేట్ (నకిలీ) ఉంగరాన్ని అందులో పెట్టి, నిజమైనది తన బుర్కా జేబులో దాచేసుకుంది. ఇద్దరూ ఏమీ కొనకుండానే..మళ్లీ వచ్చి తీసుకుంటాం అంటూ షాప్ నుంచి బయటకు వెళ్లిపోయారు. వారు వెళ్లిన కొద్దిసేపటికే ట్రేలో ఉన్న ఉంగరం తేలికగా, నాణ్యత లేకపోవడం గమనించిన సిబ్బంది యజమానికి సమాచారం అందించారు. వెంటనే జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదైంది.

### సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల గుర్తింపు ప్రయత్నం

పోలీసులు దుకాణంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకుని దొంగలను గుర్తుపట్టే పని ప్రారంభించారు. బుర్కా కారణంగా మహిళ ముఖం స్పష్టంగా కనిపించకపోయినా, ఆమెతో వచ్చిన పురుషుడి నడక, శరీర భాష, దుస్తుల ఆధారంగా గుర్తించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇటీవల తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇదే తరహా రింగ్ మార్పిడి ద దొంగతనాలు జరుగుతుండటంతో, ఒకే గ్యాంగ్ పని కావచ్చనే అనుమానంతో దర్యాప్తు వేగవంతం చేశారు.!